

# పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలో అందించాలి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

2లో



వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 11 అక్టోబర్ 2025 | 16 పేజీలు



# నిధుల గండం

## అమలుకు నోచని రుణమాఫీ





ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు అవసరమున్న సమయంలో రుణాలను తీసుకోవడం సర్వసాధారణం. తీసుకున్న రుణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తిరిగి రైతులు, చేనేత కార్మికులు తదితరులు చెల్లిస్తుంటా రు. రుణాలు తీసుకోవడము అవసరానికి ఉపయోగించుకొని అనుకున్న సమయంలో తిరిగి చెల్లించటము జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే చేనేత కార్మికులకు సంబంధించి తీసుకున్న లక్ష రూపాయల లోపు రుణం మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించి అమలు చేయకపోవడంతో చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరం క్రితం లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వము హామీ ఇవ్వగా రైతులు ఎంతో సంతోషపడ్డారు. ఇంత వరకు అమలుకు నోచుకోకపోవడంతో ఎదురు చూస్తు న్నారు. ప్రభుత్వము హామీలు ఇవ్వడానికే సరిపోతుంది తప్ప అమలులో నిరక్ష్యంల్లో చేస్తుందని పలువురు చేనేత కార్మికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వము మాఫీ చేస్తామని ఆశ చూపటంతో చేనేత కార్మికులు తీసుకున్న రుణాన్ని చెల్లించకుండా ఎదురు చూస్తున్నారు.

- మాఫీకై చేనేత కార్మికుల ఎదురు చూపులు
- జీఓకే పరిమితమైన రుణమాఫీ
- వెంటనే మాఫీ చేయాలని డిమాండ్
- ఆదేశాలు రాలేదంటున్న అధికారులు

2వ పేజీలో..

2లో

# కాంగ్రెస్ 420..

## ఉత్తుత్తి హామీలు.. అమలు కానీ 42శాతం బిసి రిజర్వేషన్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...



హన్మకొండ బ్యూరో.అక్టోబర్ 10.ప్రభాత వార్త. కాంగ్రెస్ 420 హామీలు, 42 శాతం రిజర్వేషన్ నాటకం, బుటకం అని బీ ఆర్ ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం అయన నివాసం లో జరిగిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు.

# నేడు ధన్-ధాన్య కృషియోజన పథకం ప్రారంభించనున్న ప్రధాని మోడీ

- పథకానికి జనగామ జిల్లా ఎంపిక
- జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించిన కలెక్టర్

16లో



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మ కంగా రూపొందించిన ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని నేడు (శనివారం) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారని, ఈ పథకానికి జనగామ జిల్లా ఎంపికయ్యిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.

16లో



# భారత్ వికాస్ ఆధ్వర్యంలో జాతీయ బృంద గీతల పోటీలు

# నిధుల గండం..

## అమలుకు నోచని రుణమాఫీ

## మాఫీకై చేనేత కార్మికుల ఎదురుచూపులు

## జిఓకే పరిమితమైన రుణమాఫీ

## వెంటనే మాఫీ చేయాలని డిమాండ్

## ఆదేశాలు రాలేదంటున్న అధికారులు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు అవసరమున్న సమయంలో రుణాలను తీసుకోవడం సర్వసాధారణం. తీసుకున్న రుణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తిరిగి రైతులు, చేనేత కార్మికులు తదితరులు చెల్లిస్తుంటారు. రుణాలు తీసుకోవడము అవసరానికి ఉపయోగించుకొని అనుకున్న సమయంలో తిరిగి చెల్లించటము జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే చేనేత కార్మికులకు సంబంధించి తీసుకున్న లక్ష రూపాయల లోపు రుణం మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించి అమలు చేయకపోవడంతో చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరం క్రితం లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వము హామీ ఇవ్వగా రైతులు ఎంతో సంతోషపడ్డారు. ఇంతవరకు అమలుకు నోచుకోకపోవడంతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వము హామీలు ఇవ్వడానికే సరిపోతుంది తప్ప అమలులో నిరక్ష్యం చేస్తుందని పలువురు చేనేత కార్మికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వము మాఫీ చేస్తామని ఆశ చూపటంతో చేనేత కార్మికులు తీసుకున్న రుణాన్ని చెల్లించకుండా ఎదురుచూస్తున్నారు. వడ్డీ పెరుగుతుంది. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి చేనేత కార్మికులకు ఏర్పడింది. రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం సెప్టెంబర్ 9న హైదరాబాదులో జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటించారు. 13 మాసాలు గడుస్తున్న ఇచ్చిన హామీ మాత్రం అమలు జరగలేదని చేనేత కార్మికులు అంటున్నారు. ఏడు మాసాల క్రితం అసలు, వడ్డీ కలుపుకొని లక్ష రూపాయల లోపు ఉన్న వ్యక్తిగత చేనేత రుణాలను మాఫీ చేస్తూ జీవో నెంబర్ 56 ను ప్రభుత్వం జారీ చేసింది. 202526 బడ్జెట్ నుంచి 33 కోట్లు మంజూరు చేస్తూ నాలుగు నెలల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. హ్యాండ్లూమ్, టెక్స్టైల్ ఆ పెరల్ ఎక్స్పోర్ట్ పార్కుల కమిషనర్ కు నిధులను విడుదల చేసి వల్లబ్దిదారులకు చెల్లించేందుకు అధికారాలు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో చేనేత కార్మికులకు రుణమాఫీ జరగాల్సి ఉంది. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్న చేనేత కార్మికుల జాబితాను ఆగస్టు మాసంలోనే రాష్ట్రస్థాయి కమిటీకి పంపించినట్లు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని అధికారులు అంటున్నారు. సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకొని రుణమాఫీ జరిగేందుకు చర్యలు తీసుకోవాలని చేనేత కార్మికుల కోరుతున్నారు. రాష్ట్రస్థాయి కమిటీ ఆమోదించకపోవడంతో రుణమాఫీ అమలులో ఆలస్యం జరుగుతున్నట్లు తెలుస్తుంది. పలు జిల్లాల నుంచి జాబితాలు రాష్ట్ర స్థాయి కమిటీకి అందకపోవడంతో రుణమాఫీ అమలు ఆలస్యం అవుతుందని తెలుస్తుంది. ఆయా జిల్లాల పరిధిలో చేనేత కార్మికులు తీసుకున్న రుణాల వివరాలను చేనేత ,జౌళి శాఖ ఏడీలు బ్యాంకులవారీగా జాబితాలను తయారు చేసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీలు సభ్యులుగా ఉన్న డిసిసిబి, సీఈవో, చేనేత శాఖ ఆర్డిడి, లీడ్ బ్యాంకు మేనేజర్, నాబార్డ్ డీజీఎం, పరిశ్రమల శాఖ జీఎం, జిల్లా సహకార అధికారులు ఆమోదించారు. ఆ తర్వాత ఆగస్టులో చేనేత కార్మికుల అర్హుల జాబితాలను రాష్ట్రస్థాయి కమిటీకి పంపించారు. ఇది ఇలా ఉండగా లక్ష రూపాయల కంటే ఎక్కువ రుణాలు తీసుకున్న చేనేత కార్మికులు పై మొత్తాన్ని జులై నెలాఖరులోపు చెల్లిస్తే వారందరికీ రుణమాఫీ వర్తిస్తుందని చెప్పడంతో అప్పులు తెచ్చి రుణాలు చెల్లించారు. రుణమాఫీ అమలు చేయకపోవడంతో కార్మికుల ఖాతాలో నుంచి వడ్డీ కట్ చేస్తున్నారని చేనేత కార్మికులు అంటున్నారు. వడ్డీలు చెల్లించక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుత పరిస్థితుల్లో చేనేత కార్మికుల వృత్తి భారంగా పరిణమించింది. చేనేత వస్త్రాలకు అంతగా ప్రాధాన్యత లభించడం లేదు. రెడీమేడ్ దుస్తులకు ప్రాధాన్యత పెరగడంతో చేనేత కార్మికులు తయారు చేస్తున్న వస్త్రాలకు డిమాండ్ తగ్గుతుంది. ఈ క్రమంలో ఇబ్బందుల్లో ఉన్న చేనేత కార్మికులకు రుణాలు మాఫీ చేయాలని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలని పలువురు చేనేత కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రస్తుతము బ్రేక్ పడింది. ఎన్నికల కోడ్ కూడా అమలు జరగదు. ఈ మేరకు ఎన్నికల సంఘం కోడ్ ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

---

### మెటా ఫండ్ ప్రో యాప్ కేసులో

# నిందితుల అరెస్ట్

## గొలుసు కట్టు వ్యాపారాలతో మోసపోవద్దు

## డమ్మీ గిఫ్ట్ యాప్ లతో ప్రజలు మోసం చేస్తే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గొలుసు కట్టు వ్యాపారాలలో పాల్గొని మోసపోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యా లయ సమావేశం మందిరంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూమెటా ఫండ్ ప్రో అనే యాప్ ను క్రియేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని, అదేవిదంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు విదేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో జగిత్యాలకు చెందిన ఏ వన్ కస్తూరి రాకేష్ కుమార్ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేసి ఈ డబ్బులను క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి పెద్ద మొత్తం లో లాభాలు వస్తాయని ఏ వన్ కస్తూరి రాకేష్ కుమార్ కొడిమ్యాలకు చెందిన ఏ టూ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏ త్రీ వీరబత్తిని రాజు లతో కలిసి మూకుమ్మ డిగా కొడిమ్యాలకు చెందిన ముగ్గురు వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని గోవా, సింగపూర్, దుబాయ్ వంటి దేశాలకు ఉచితంగా టూర్ పంపిస్తామని ఆశ చూపి ఎటువంటి డబ్బులు వారికి ఇవ్వకుండా మోసం చేసి మెటా ఫండ్ ప్రో యాప్ని క్లోజ్ చేయడంతో, పెట్టుబడి పెట్టిన అనేక మంది బాధితు లు నష్టపోయారు ఇందుకు గాను కొడిమ్యాల కు చెందిన బాధితురా లు పిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో 318(4), 316(2), ఆర్/డబ్ల్యు 3(5) బి ఎన్ ఎస్ ,సెక్షన్ 5 ఆఫ్ తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్ 1999 సెక్షన్ 3 ,4 ఆఫ్ ది ప్రైజ్ చిట్స్ !! మనీ సర్క్యులేషన్ స్కీం యాక్ట్ 1978 కేసు నమోదు చేసి ఏ టూ తిరుపతిరెడ్డి ఏ త్రీ రాజులను 2025 సెప్టెంబర్ 08 బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ఏ వన్ రాకేష్ కుమార్ ను శుక్రవారం రోజున అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు ఏ వన్ రాకేష్ కుమార్ వద్ద నుండి టోషిబా లాప్టాప్ లక్ష రూపాయల నగదు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్స్ ఏటీఎం కార్డ్ క్రెడిట్ కార్డులు సీజ్ చేశారు ప్రజలేవరు గొలుసు కట్టు వ్యాపారం పేరుతో క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి అధిక మొత్తంలో లాభాలను అందిస్తామని విదేశీ టూర్లకు పంపిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు ఈ సమావేశంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, కోడిమ్యాల ఎస్సై సందీప్ పాల్గొన్నారు.




---

### పౌరులు కోరిన సమాచారాన్ని

# నిర్దేశిత వ్యవధిలో అందించాలి...

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన"సమాచార హక్కు చట్టం – 2005" వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఈ



కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ఌ, ఎస్డిసి రమేష్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్... 420

## ఉత్తుత్తి హామీలు.. అమలు కానీ

## 42శాతం బిసి రిజర్వేషన్

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...



**హన్మకొండ బ్యూరో.అక్టోబర్ 10.ప్రభాత వార్త.** కాంగ్రెస్ 420 హామీలు, 42 శాతం రిజర్వేషన్ నాటకం, బుటకం అని బీ ఆర్ ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం అయన నివాసం లో జరిగిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఈ లిల్లీపుట్ ముఖ్యమంత్రికి పాలన తెలియదు. అసలు అవగాహన లేదు.. మంత్రులు కూడా అట్లానే ఉన్నారు అని ఏద్దేవా చేశారు. కోర్టును గౌరవించకుండా పొద్దుగాల నామినేషన్లు తీసుకొని సాయంత్రం నవ్వుల పాలయ్యే పరిస్థితి ఈ ప్రభుత్వానిది అని అన్నారు. మీ తుపాకి రాముని కథలు ప్రజలకు అర్థం అయినాయి. పొద్దుగాల లేస్తే కేసీఆర్ను తిట్టుడు, దేవుళ్ళ మీద ఒట్టు పెట్టుడు తప్పా ఈ లిల్లీఫుట్ ముఖ్యమంత్రికి ఏం తెలియదు. ఈ బ్రోకర్ మాటలు గతంలో ప్రజలు నమ్మారు కాని కోర్టులు నమ్మలేదు కాబట్టే హైకోర్టు గూబ గూయ్యిమనిపించింది. రాష్ట్రంలో కనీసం ఇద్దరు మంత్రులు కలిసి తిరిగే పరిస్థితి లేదు. ఎవరి కుర్చీ ఎవరు లాక్కుంటారనే భయంతో ఉన్నారు. ఏ ఒక్క మంత్రి కూడా నియోజక వర్గంలో తిరగడం లేదు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక కొత్త డ్రామాకి తెరలేపి నట్టు అయన అన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించలేకనే ఏదో కోర్టు ఆపింది మేము బిసిల కోసం అన్ని చేశాం అని చెప్పుకోవాలని కాంగ్రెస్ కుట్ర పన్నింది. 55 ఏండ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉండి బిసిల గురించి ఎందుకు పట్టించుకోలే దన్నారు. తూతూ మంత్రంగా జివో ఇచ్చి ఎన్నికలు నిర్వహించలేకనే ఇదంతా డ్రామా అని పేర్కొన్నారు. నిజంగా బిసిల పట్ల ప్రేమ ఉంటే రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాడండి. దానికి మేమంతా కలిసి వస్తాం. అయినా ఈ రేవంత్రెడ్డికి బిసిల పట్ల ప్రేమ ఉంటే నిలవదు అని తెలిసిన కూడా జివో ఇచ్చేవాడా ? ఈ ప్రభుత్వం 22 నెలలు అయింది అధికారంలోకి వచ్చి బిసిలకి ఏం చేసింది ? బిసి బంధు బందు పెట్టింది, చేప పిల్లల పంపిణీ బందు పెట్టింది, నాయి బ్రాహ్మణ, రజకుల ఉచిత విద్యుత్ బకాయిలు పెండిరగ్లో పెట్టింది. గొల్లకురుమలకు గొర్రెలు బందు పెట్టి ఇంకా ఏదో బిసిల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తుందన్నారు. ఆనాడు ఈ రేవంత్రెడ్డి ఏమన్నారు. అసలు రాష్ట్రాలకి రిజర్వేషన్ల అధికారం ఇవ్వడం నేరం, అడుగితే జెల్లో పెట్టాలన్న ఈ రేవంత్రెడ్డిని మరి ఇప్పుడు ఏ జెల్లో పెట్టాలని అన్నారు. 42 శాతం బిల్లు గవర్నర్ ఆమోదం పొందకుండా ఎన్నికలకు పోవటమే ఒక తెలివి తక్కువ పని ఈ రిజర్వేషన్ ప్రక్రియ సరిగా అమలుకాకనే బిహర్లో ఎన్నికలు ఆగిపోయాయి, మహరాష్ట్రలో ఎన్నికలు జరిగినా 18 రోజుల్లో ఎన్నికలు రద్దు అయ్యాయి. ఈ మాత్రం సోయి ప్రభుత్వానికి లేదా అని అన్నారు. ఈ రిజర్వేషన్ చట్టం ఆమోదం పొందకుండా ఎన్నికలు నిర్వహించి, మళ్లీ ఆ ఎన్నికలు రద్దు అయితే నష్టపోయేది బిసి బిడ్డలు కాదా ? అంటే బిసిలను ఆర్థికంగా నష్టపరచడమే మీ ప్రభుత్వ ధ్యేయమా, ఈ కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల గ్రామాలు అన్ని వెనకబడి పోతున్నాయన్నారు. 22 నెలల పాలనలో గ్రామ పంచాయితీలకు ఈ ప్రభుత్వం ఒరగ బెట్టింది ఏం లేదు.. ఆనాడు కేసీఆర్ గ్రామాలు బాగుపడతేనే రాష్ట్రం బాగుంటుందని గ్రామ పంచాయితీలకు అధిక నిధుల ఇచ్చి అభివృద్ధి చేస్తే బాగుంటుంది అన్నారు. ఈ ప్రభుత్వం ఆ గ్రామాల అభివృద్ధికి అడ్డుగా నిలిచి గ్రామాలు అధ్వాన్న స్థితిలోకి వచ్చాయి. ఆనాడు అసెంబ్లీలోనే కేటిఆర్ ఈ 42 శాతం బిల్లుపై ఎలా ముందుకు వెళ్తారు అని అడిగితే సమాధానం చెప్పలేక పోయారు అన్నారు. ఇన్ని రోజులు కాలయాపన చేసి మేము బిసిల కోసం అన్ని చేసాం. కోర్టు ఆపింది ఆని చెప్పుకోవడానికి సిగ్గు అనిపిస్తలేదా? ఈ జివో నిలబడదు అని ఈ ప్రభుత్వానికి కూడా తెలుసు కానీ బిసిలను మభ్యపెట్టడానికే ఈ పనికి మాలిన పనులు చేసిందన్నారు. అభివృద్ధి చేతగాక ఈ ప్రభుత్వం అమ్మకాలకు తెరలేపి ఆర్టీసీని సైతం ప్రైవేటికరణ చేసే కుట్ర జరుగుతుంది. మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి 13 వందల 50 కోట్ల అప్పు చేసి ఆ అప్పును బస్సు చార్జీలు పెంచి ఆ కుటుంబంలోని మగవారిపై రుద్దుతున్నారు. గతంలో కేసీఆర్ 2వేల కోట్లు ఆర్టీసీ బకాయిలు చెల్లించి అప్పుల్లో ఉన్నా ఆర్టీసిని అభివృద్ధిలో నడిపిస్తే ఈ దుర్మార్గ ప్రభుత్వం ఆర్టీసీని అమ్మేయాలని కుట్ర చేస్తుందన్నా రు. ఇంకా ఇలాంటి పిచ్చి పనులు చేసి వారి సహనాన్ని పరిక్షి స్తే ఉరికించి కొడతారు. తస్మాత్ జాగ్రత్త. ముందు 42 శాతంపై చట్టల తీసుకు రండి. దీనికి మేమంతా కలిసి వస్తామని దయాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర మాజీ ఉపము ఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఒడిదల సతీష్ కుమార్, శంకర్ నాయక్ పాలకుర్తి నియోజకవర్గం, వర్ధన్నపేట నియోజక వర్గం లోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే మున్నూరు కాపుల అభివృద్ధి

నెక్కొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త



ఐక్యతతోనే మున్నూరు కాపులు అభివృద్ధి సాధిస్తారని నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాదాసు రవి అన్నారు. శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలో ని సంఘం భవనం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెక్కొండ నడిబొడ్డులో దాతల సహకారంతో, పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎంపీ నిధుల నుండి భవనం నిర్మించుకోవడం సంతోషదాయకం అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి మున్నూరు కాపు సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గంతో పాటు గ్రామ అధ్యక్షులు పాల్గొని పాత సభ్యులు రూ 500లు కొత్త సభ్యులు రూ4000 వేలు గ్రామాలకు సంబంధించిన చిట్టి డబ్బులను చెల్లించారు. ప్రతినెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు మండల కమిటీ కార్యవర్గం తో పాటు చిట్టి సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు కోల జనార్దన్, ప్రధాన కార్యదర్శి వడాల రవికుమార్, ఉపాధ్యక్షులు యాసం కుమారస్వామి, కోశాధికారి బొల్లం రాములు, సహాయ కార్యదర్శి ఎల్ల సురేందర్, సలహాదారులు సుంకరి ప్రసాద్, మద్దికుంట్ల నాగేందర్, వివిధ గ్రామాల అధ్యక్షులు మాదాసు సదానందం వడాల శ్రీనివాస్, చింతల పురుషోత్తం, గాజుల ఏకాంబరం, వత్తిపాక రఘుపతి, జల్లి బుచ్చయ్య, మండల సంఘం సభ్యులు వసునూటి వీరస్వామి, ఎల్ల లక్ష్మీ నారాయణ, వడాల సురేందర్, సురేష్, మాదాసు, వెంకటేశ్వర్లు, మాదాసు రమేష్, గాజుల నరేష్,సురేష్, మాదాసు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంజెపి బాలికల గురుకులంలో వైద్యశిబిరం

ఖానాపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల వజీనేపల్లిలో విద్యార్థినిలకు రోటరీ క్లబ్ నర్సంపేట వారిచే శుక్రవారం వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ అనిత అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నంద్యాల కృష్ణారెడ్డి ఆర్థిక సహకారంతో సానిటరీ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం క్లబ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థుల కోసం క్లబ్ వారు చాలా కార్యక్రమాలు చేయాలని కోరారు. విద్యార్థులను పరీక్షి ంచి మందులను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు బాదం రంజిత్ మాట్లాడుతూ క్లబ్ చేస్తున్న సేవలు లక్ష్యాలు వివరించారు. తర్వాత విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఆర్థిక సహకారం అందించిన నంద్యాల కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పల్లె డాక్టర్ సునీత, రోటరీ క్యాన్సర్ అవేర్నెస్ జోనల్ చైర్పర్సన్ ఇరుకు కోటేశ్వరరావు, సెక్రెటరీ శ్రీరామ్ కిరణ్, చకిలం కృష్ణమూర్తి, గుడి పూడి పవన్ కుమార్, పాఠశాల నర్సింగ్ ఆఫీసర్ శిరీహెల్, అసిస్టెంట్స్ గొడిశాల భాస్కర్, జ్యోతి, ఆశా భవాని పాల్గొన్నారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్ల డ్రామా

### -బిఆర్ఎస్ నాయకులు పాపయ్యగౌడ్

బయ్యారం, అక్టోబర్10, ప్రభాతవార్త:



ప్రజలకు మాయమాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలని చేసిన కుట్రలు విచ్ఛిన్నం అయ్యాయని బయ్యారం బిఆర్ఎస్ నాయకులు యరసంగి పాపయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత 22నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్‌రెడ్డి గల్లిలో కొట్లాడుతున్నట్లు డ్రామా చేశారే తప్పా ఏనాడు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించడం పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించలేదని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చట్టబద్ధత కోసం కేంద్రాన్ని పట్టు బట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా పక్కదోవ పట్టించారన్నారు. రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా డ్రామాలు ఆపి మీకు, మీ పార్టీకి బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటె బీసీలకు రిజర్వేషన్ల పెంపు విషయంలో ఢిల్లీలో కొట్లాడి పార్లమెంట్‌లో చట్టం చేయించి తొమ్మిదవ షెడ్యుల్లో చేర్పించాలని అన్నారు.

## అక్రమ ఇసుక వేలంపాట

బయ్యారం, అక్టోబర్10, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో పోలీస్ స్టేషన్ నందు పట్టివేతకు గురైన ఒక ట్రక్కు ఇసుక బయ్యారం పోలీస్ స్టేషన్ నందు ఉన్నందున వేలం ద్వారా విక్రయం చేయబడునని మండల తహశీల్దారు నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ నెల 13న ఉదయం 11గంటలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇసుక వేలం పాట పాడిన వారు పాడిన మొత్తం సొమ్మును చలానా రూపంలో చెల్లించాలని, ఇసుక మండల పరిధి దాటి పోరాదని సరైన ధర రాకపోతే ప్రభుత్వం వారికి వేలం రద్దు చేసే అధికారం ఉందన్నారు. అన్ని విషయంలో తుది నిర్ణయం తహశీల్దారుకు ఉంటుందని ఆసక్తి ఉన్న వారు వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

## సమస్యలు పరిష్కరించాలని వైద్యఉద్యోగుల మౌన ప్రదర్శన

గార్ల, అక్టోబర్10, ప్రభాతవార్త:



వైద్యవిధాన పరిషత్ ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బైరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌లో రెగ్యులర్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులతో మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి వరకు వేతనాలు అందకపోవడంతో కుటుంబ పరంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రెజరి 010పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌లు వినీల, పుష్పలత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేట వెంకటేశ్వరస్వామి తెప్పోత్సవం

### -పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల, అక్టోబర్10, ప్రభాతవార్త:



మండలంలోని మర్రిగూడెం సమీపంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేట వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు ఉదయం అర్చకులు నిత్యహోమం, బలిహరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి, అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం 1గంట నుండి 3గంటల వరకు వెంకటేశ్వరస్వామి వారిని గరుడ వాహనంపై గోవింద నామస్మరణలతో సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ ఆవరణలో కోనేరులో హంస వాహనంపై స్వామివారు, అమ్మవార్లక తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో డిఎస్పి తిరుపతిరావు, సీఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాషా, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సంజీవరెడ్డి, అర్చకులు అచ్యుతాచార్యులు, గోవిందాచార్యులు, సందీప్‌చార్యులు, రఘు రామస్వామి, నందుస్వామి, నచికేతనస్వామి, కోట వంశస్థులు, రాములునాయక్, బన్సిలాల్, లక్ష్మణ్‌నాయక్, నందులాల్, రమేష్‌బాబు, శ్రీనివాస్, రాములునాయక్, బుజ్జి, రాంసింగ్, శ్రీనివాస్ గుప్తా, వేణుగోపాల్, కనకశేఖరం, కుటుంబరావు, కస్నానాయక్ వివిధ మండలాలు, గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్10, ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డులోని శిఖార్ ఖానగడ్డ అంగన్వాడి సెంటర్‌లో శుక్రవారం పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆహారం లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అగన్వాడి కేంద్రాల ద్వారా బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారికి అన్నప్రసాన వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూప్సీ, ఏఎన్ఎం పద్మావతి, మమత, అంగన్వాడి టీచర్‌లు హేమ, జ్యోతి, విజయ, సునిత, ఆయాలు బుజ్జి, కలమ్మ, ఆశా వర్కర్లు ఆశాజ్యోతి, జనని, లబ్ధిదారులు పూజ, సోమలక్ష్మి, మీన, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఖానాపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సబ్ యూనిట్ ఆఫీసర్ నంద హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు డెంగ్యూ కేసుతు, సీజనల్ వ్యాధుల గురించి బుధరావుపేట, మంగళవారిపేట సబ్ సెంటర్ పరిధిలోని కొడ్తిమాట్‌తండాలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డెంగ్యూ, మలేరియా రాపిడ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి సాధారణ జలుబు దగ్గు జ్వరం ఇతర ఆరోగ్య సమస్యలకు మందులు అందించారు. దోమల నివారణ, సబ్ యూనిట్ ఆఫీసర్ నందా పర్యవేక్షణలో టెమోఫాస్ మురికి నీటి గుంటలు సైడు కాలువలు నీరు నిల్వ ఉన్నచోట స్ప్రే చేయించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రతి మంగళ శుక్రవారాల్లో డ్రైడే పాటించాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని సాయంత్రం పూట వేపాకు పొగవేసుకోవాలని పాత టైర్లు ,కొబ్బరి చిప్పలు పగిలిన సీసాలు ప్లాస్టిక్ కప్పులు టీ కప్పులు తొలగించాలని వారానికి ఒకసారి నీటి డబ్బాలు డ్రమ్ముడు శుభ్రపరచాలని కిటికీలు డోర్లకు దోమతెరలు అమర్చుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు ఉంటే ఆయిల్ బాల్స్ వేయాలని దోమలు కుట్టకుండా ఉండాలంటే దోమలు పుట్టకుండా చూడాలని కోరారు. ఏఎన్ఎం జ్యోతి, వినోద, హెల్త్ అసిస్టెంట్‌గొడిశాల భాస్కర్, ఆశాలు భవాని, భారతమ్మ, లలిత, శారద, నీలా, రఫీనా, అనిత, సునీత, కార్యదర్శులు రజిత ,గ్రామపంచాయతీ సిబ్బంది సురేష్, సంతోష్, పంతులు పాల్గొన్నారు.

## గార్ల రైల్వేస్టేషన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

గార్ల, అక్టోబర్10, ప్రభాతవార్త:

గార్ల రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ శుక్రవారం రైల్వే డిఆర్ఎం గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్ల స్టేషన్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేయాలని, రాంపురం పరిసర ప్రాంతాల ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని, రెండు వైపులా ప్లాట్‌ఫాం పొడగించాలని, డిస్‌ప్లే సౌకర్యం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను వివారణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, రాజశేఖర్, ఈశ్వర్‌లింగం, శివాజీ తదితరులు పాల్గొన్నారు.




## రిజర్వేషన్ లపై బీజేపీ, బీఆర్ఎస్‌లకు చిత్తశుద్ధి లేదు

### మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు జావేద్ ఖాన్

కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ఈ రిజర్వేషన్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి లేదని మాజీ కోఆప్షన్ సభ్యులు జావేద్ ఖాన్ అన్నారు. బీసీల ఐక్యతను మెరుగుపరచడం, న్యాయమైన వాటాను సాధించడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కట్టుబడగా ఈ నిర్ణయానికి అనుకూలంగా ఒక్క విపక్ష పార్టీ కూడా మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. హైకోర్టు రిజర్వేషన్ల అమలుపై ఇటీవల స్టే విధించడంతో, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సంబరాలు చేసుకోవడం దురదృష్టకరమని ఖాన్ పేర్కొన్నారు. "మన పక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్రంలో 69శాతం రిజర్వేషన్లు అమలవుతుంటే, తెలంగాణలో 42శాతం రిజర్వేషన్లకైనా వ్యతిరేకత వ్యక్తం చేయడం సిగ్గుచేటు" అని జావేద్ ఖాన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున న్యాయవాదులు హైకోర్టులో బలమైన వాదనలు వినిపిస్తున్నారని, వచ్చే నాలుగు వారాల్లో హైకోర్టు న్యాయంగా బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పంతకాని వినయ్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



గత కొద్దీ రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు పంతకాని వినయ్ మరణించాడు. శుక్రవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గోని వినయ్ కీ శ్రద్ధాంజలి ఘటించినట్లు డీసీసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి తెలిపారు. అనంతరం వినయ్ పిల్లలను ఓదార్చి, అతని తల్లిదండ్రులతో మాట్లాడుతూ..మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని గద్దె సమ్మిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, భూపెల్లి రాజు, కుమ్మరి రమేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, మారుపాక రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సహచరుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన కనుకుంట్ల హరీష్ తల్లి కనుకుంట్ల ప్రమీల ఇటీవల మృతి చెందింది. ఆమె దశదినకర్మ గురువారం జరిగింది. హరీష్ సహచరులు 200910 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించడానికి ఉపక్రమించారు. ఈ మేరకు దశదినకర్మకు హాజరైన సహచరులు మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నీవాళ్లు అర్పించారు. అనంతరం రూ 15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. బాల్య స్నేహితులు గోపగాని నరేష్, లవన్ బాబు, రమేష్, సర్వ శరత్, చైతన్య గుప్తా, నాగరాజు, ప్రభాకర్, ప్రవీణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ యజమానిని కోల్పోయిన

## నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### -ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, అరక్టోబర్ 10, ప్రభాతవార్త



అనారోగ్యంతో అకాల మృతి చెంది కుటుంబ యజమానిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం సంక్షేమ పథకాలను త్వరిత గతిన వర్తింపజేసి అన్ని విధాల ఆదుకోవాలని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని జ్యోతి బస్ నగర్ లో అనారోగ్యంతో మృతి చెందిన ధర్మారపు వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు. కాలనీవాసుల సహకారంతో 9400 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నిలువ నీడలేని పేదలు రెక్కాడితే తప్ప డొక్కాడని పరిస్థితుల్లో సరైన ఆహారం తినక అనారోగ్యం పాలై ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి వారి కుటుంబాలు దిక్కులేని పరిస్థితుల్లో ఉంటున్నాయని ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఎన్ని ఆశాజనకమైన హామీలు ఇచ్చిన నిజమైన నిరుపేదలకు చేరకపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా నిజమైన అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలను వర్తింపజేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కూడు గూడు నీడ విద్య వైద్యం పేదలకు అందని ద్రాక్ష గానే మిగిలిందని పోరాడితే తప్ప సాధించుకోలేని స్థితిలో ఉన్నదని అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన ధర్మారపు వెంకన్న కుటుంబానికి కనీసం ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, పట్టణ నాయకులు మోటం సురేష్, యువ నాయకులు ఈర్ల రాజు, చామంతుల రతన్, బెజ్జంకి రాజేష్, సతీష్, ముత్తయ్య, గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, రామగిరి యాదగిరి, ప్రమీల, కొమ్మాలులతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగాచేసిన గుంతలు పూడ్చే పనులు

### పనులను పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

### పనులపేరుతో నిదులు దుబాఇబ్బందులు పడుతున్న వానదారులు

### పద్దెనిమిది కిలోమీటర్ల పనుల కు పంగనామాలు

మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 09




మేడారం జాతరకు వచ్చేభక్తులు ఇబ్బందులు పడకుండా రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. మేడారంఊరిలో నుంచి జంపన్నవాగు వరకు,,కొత్తూరు నుంచి వెంగ్లాపురం దాక, ఆర్టీసి వైజంక్షన్ నుంచి ఊరిలోకి గుంతలు పూడ్చేందుకు ప్రభుత్వం నిధులను మంజూరిచేసింది. మేడారం కొత్తురు, నార్లాపురం, వెంగళాపురం ఈగ్రామాలను కలిపే రోడ్డుపై గుంతలను పూడ్చెపనులు చేపట్టారు. కాని పనులు నాణ్యతగా చేయకపోవడంతో మూన్నళ్లముచ్చటగానె అయ్యయని ఆరోపనలు వస్తున్నాయి. గుంతలు పూడ్చెపనులు సక్రమంగా చేయలేదు, ఈక్రమంలో గుంతల్లో పోసిన కాంక్రీట్ అంతాబయటికొచ్చింది, వాహనాల రాపోకలకు ఇబ్బందికరంగ మారింది, ఇదిలా ఉండగా ఈపనులు కూడ సగంచేసి మిగతావి మేడారం ఊరిలో గుంతలు పూడ్చకుండా వదిలేశారు. బిల్లులు వస్తెనె మిగతావి చేసేవిదంగా ఉన్నట్లుంది. లక్షలాది రూపాయలు మరమ్మత్తులు పనులపేరుతో దుబారచేయడమె అవుతుందంటున్నారు. వారంరోజుల్లో రూ3,50 కోట్లతో జంపన్నవాగునుంచి పూర్తిగా తార్ రోడ్డు నిర్మించబోతున్నారు, వారంలోగా రోడ్డుపనులు చేపట్టాలని సంబందిత అధికారులను కలెక్టర్ అదికారులను ఆదేశించారు. పనులు ప్రారంబం చేస్తారో లేదో చూడవలసింది. భక్తుల రద్దీపెరిగినందు వలనపనులు తొందరగా ప్రారంభించాలని ముఖ్యశాఖల అధికారులను ఆదేశించిన విషయం విదితమె. అధికారులు రెండు,,మూడు రోజులలో పనులు చేయాల్సి ఉంది, కాని ఇప్పటికి జాడలేకపోవడం విడ్డూరంగా ఉందనె ఆరోపనలు వస్తున్నాయి. కనీసం ఆ ఆరు గ్రామాల రోడ్లను కలిపె రోడ్లపై గుంతలు పూడ్చెపనులు కూడాసక్రమంగా చేయలేదు ఆ పనులను కూడ సంబందిత శాఖ అధికారులు పరశీలించక పోవడం ఎంతనిర్లక్షమో, పట్టింపులేని తనమో తొలుస్తుంది,

## ట్రాన్స్‌ఫార్మము లకు రక్షణ ఎక్కడ..?

### మధ్యాహ్నం రెక్కీ రాత్రి వేళ చోరీ

### కాపర్ వైర్, దొంగలు రెచ్చిపోతున్నారు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలో మచ్చాపూర్, రాఘవపట్నం, దయ్యాల వాగు, పరిధిలలో మొదలుకొని, 163 వ జాతీయ రహదారి పసర గుండ్ల వాగు బ్రిడ్జి పరిధిలో విద్యుత్ ట్రాన్స్ఫారం ములు, అలాగే హైవే పరిధిలో గత రెండు సంవత్సరాలుగా, మోటర్లు లో ఉండే కాపర్ వైర్ వైర్ల కోసం తరచూ దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. పసర పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులు మోటర్లు చోరీకి గురయ్యా అని కేసు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. మండలంలో ఉన్న రైతులు ప్రతి సంవత్సరం ఇదేవిధంగా జరుగుతుందని, అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, ఇక వ్యవసాయం చేసే పరిస్థితి లేదని, మండల రైతులు అంటున్నారు. మోటర్లు ట్రాన్స్ఫారములు చోరీ జరిగాయని, వివరాల్లోకి వెళితే మచ్చాపూర్ గ్రామం ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన రైతు దరిపెల్లి సమ్మయ్య వ్యవసాయ క్షేత్రంలో ఉన్న( 16వ్ర ) ట్రాన్స్ఫారం శుక్రవారం సుమారుగా తెల్లవారుజామున దొంగలు ఎత్తుకెళ్లడం జరిగింది. అందులోని కాపర్ వైర్, ఆయిల్ దొంగలు ఎత్తుకెళ్లారు. వ్యవసాయ క్షేత్రాల్లో విధ్వంసం సృషిస్తున్నారు. ఫలితంగా ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ లేకుండా పోతుంది. ఇటీవలి కాలంలో ట్రాన్స్ ఫార్మర్ల ధ్వంసరచన బాగా పెరిగి పోయింది. ప్రధానంగా జాతీయ రహదారులతో పాటు రోడ్లకు పక్కనున్న నియంత్రికలే లక్ష్యంగా దుండగులు రెచ్చిపోతున్నారు. కేవలం కాపర్ వైర్ కాయిల్స్, ఆయిల్ కోసం దొంగతనాలకు తెగబడుతున్నారు. ఏ ట్రాన్స్ ఫార్మర్లనూ వదలడం లేదు. ఇకనైనా విద్యుత్ అధికారులు పోలీస్ అధికారులు రైతులకు సహకరించాలని మండల రైతులు కోరుతున్నారు.

# ఎన్నికల వాయిదాపై బీసీల నిరసన

నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



ఎన్నికల వాయిదా ప్రక్రియపై శుక్రవారం బీసీ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి సామ్రాజ మల్లేశం అధ్యక్షతన అత్యవసరంగా బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్ హాజరై దేశంలో 42 రిజర్వేషన్ బీసీలకు ఇవ్వడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్టే తేవడం అనేది అగ్రవర్ణాల కుట్రగా భావించాలన్నారు. వాళ్ళ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వచ్చినప్పుడు మేము బీసీలుగా ఎప్పుడు కూడా దాన్ని వ్యతిరేకించలేదు స్టేలకు కోర్టులకు వెళ్లలేదు కాబట్టి మా ఓట్లు మీకు అవసరం కాబట్టి తస్మాత్ జాగ్రత్త అని నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించకపోతే ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు బందులో భాగస్వాములు అవుతాం అని హెచ్చరించారు ఆరు వారాలపాటు ఈ ప్రక్రియను ఆపడం దురదృష్టం అని భావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలాలపూర్ నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తి రవి,నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గండు రవి,ఉపాధ్యక్షుడు చీర వెంకట్ నారాయణ,జిల్లా యువ నాయకులు బైరి నాగరాజు, సోల్తి అనిల్,సోల్తి పెద్ద సాంబయ్య,సోల్తి చిన్న సాంబయ్యఖిల్,అనీష్, రాజు,రమేష్,సంపత్ సతీష్ ,రాంబాబు, కే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు మాజీ జడ్పీటిసికి పరామర్శ

గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

గూడూరు మాజీ జెడ్పిటిసి కొడిదల సంజీవను చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు. శుక్రవారం గూడూరు మండలం మదనపురం గ్రామానికి చెందిన లాయర్ మాజీ జెడ్పిటిసి కోడిదలా సంజీవ తండ్రి కోడిదలా రాములు మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి చేరుకొని చిత్ర పటానికిపూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మాజీ సర్పంచ్ సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, మాజీ వార్డు సభ్యులు మేడి సంతోష్, హంస వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించాలి

**-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్**

నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



యువతలో మానసిక స్థయిర్యాన్ని పెంపొందించడం ద్వారా వారు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. శుక్రవారం ఉన్నత విద్యా కమిషనర్ ఆదేశానుసారం యు అండ్ మీ కౌన్సిలింగ్ సెంటర్ సౌజన్యంతో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో మారుతున్న అలవాట్లకు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని, భౌతిక ఆరోగ్యము కంటే కూడా మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే చాలా కష్టమైనా పని అని అందుకే భారతదేశం మానసిక ఆరోగ్యంలో ప్రపంచంలో 61వ స్థానంలో ఉందని, విద్యార్థులు మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపే వ్యసనాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇందులో భాగంగా ఈరోజు విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ రజిత ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశం పై కళాశాలలో నిర్వహించారు. మహిళా సాధికారిక విభాగం అధ్యక్షురాలు ఎస్ రజిత మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడానికి వ్యాసరచన పోటీలను నిర్వహించామని దీనికిగాను రాష్ట్రంలో ఉన్న అన్ని డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి మొదటి బహుమతిగా 5000తోపాటు గిఫ్ట్ ఓచర్ 2వ బహుమతి గాను 2000 రూపాయలు మూడవ బహుమతిగా 1000 రూపాయలు 10 కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని యు అండ్ మీ కౌన్సిలింగ్ సెంటర్ వారు వీటిని అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం సభ్యులు డాక్టర్ సంధ్య, మాధవితో పాటు అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్ కమలాకర్, ఎన్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు డాక్టర్ ఎం రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నర్సంపేట ఐఎఫ్‌టియు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బరిగెల కుమార్ గొర్రె ప్రదీప్ డిమాండ్ చేశారు. శుక్రవారం భవన కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి కార్మిక వర్గం పైన ఉందని పాలకవర్గాలు ఆ సంక్షేమ బోర్డు లో ఉన్నటువంటి నిధులను సక్రమంగా కార్మిక వర్గానికి ఉపయోగించుకోకుండా దుర్వినియోగం చేస్తున్నారని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసినటువంటి కార్మిక సంక్షేమ బోర్డును ఒక ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగించడం ఉపసంహరించుకోవాలని కోరుతూ నేడు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవోకి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగించడం వలన కార్మికులకు అందాల్సినటువంటి అన్ని రకాల బెనిఫిట్స్ అందకుండా పోతాయని కార్మిక వర్గం పనిచేసే ప్రాంతాలలో భద్రత లేకుండా పోయిందని అడ్డాల వద్ద తాగునీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం నిరక్ష య వైఖరిని అవలంబిస్తున్నదని షెల్టర్స్ అదేవిధంగా మరుగుదొడ్ల సౌకర్యం కల్పించకుండా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15వ తారీఖున హైదరాబాదులో పెద్ద ఎత్తున కార్మిక సంక్షేమ బోర్డు ముందు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉంటుందని కనుక కార్మికులు తమసమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. సంక్షేమ చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రంగా అమలు చేయకుండా వైదొలుగుతున్నారు అని రాజ్యాంగబద్ధంగా పరిపాలన కొనసాగిస్తామని చెప్పి అధికారానికి వచ్చిన తరువాత పాలకుల మోసపూరిత విధానాలతో కార్మిక వర్గం అవుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నమల మొగిలి, పెసరు కుమారస్వామి, కుసుమ రాజేందర్, కదిరిక మల్లయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### హైకోర్టు బీసీ రిజిస్ట్రేషన్ల పై

# స్టే విధించడం అగ్ర కులాల నాయకుల కుట్ర


నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ హైకోర్టు బీసీ రిజిస్ట్రేషన్ల పై స్టే విధించడం అగ్ర కులాల నాయకుల కుట్రలో భాగమేనని నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.బీసీ రిజిస్ట్రేషన్ల పై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం వరంగల్ రోడ్ లో ఉన్న నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల జంక్షన్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అన్ని రాజకీయ పార్టీలతో అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసే విధంగా బిల్లును కేంద్రానికి పంపడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లును పార్లమెంటులో చర్చించకుండా నిరక్ష ్యం చేయడం జరిగిందనిఅన్నారు.స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల జీవో 9ను రద్దు చేయాలని రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బీసీ రిజిస్ట్రేషన్లకు వ్యతిరేక కుట్ర జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాల వారిగా కులగణన చేపట్టి బీసీల జనాభా 56 శాతానికి పైగా ఉందని చట్టబద్ధంగా తేల్చిన అగ్ర కులాల నాయకుల చొరవతో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రెడ్డి జాగృతి పేరుతో ద్రోహులు హైకోర్టు లో పిటిషన్ వేసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్ర కులాల జనాభా 6 శాతం కూడా లేకున్నా ఈడబ్ల్యూఎస్ తో 10 శాతం రిజర్వేషన్లు ఏలా అమలుచేయటం జరుగిందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు పార్టీలకు అతీతంగా పోరాడాలని సూచించారు. అదే విధంగా బీసీ కులాలకు చెందిన వారు పార్టీ జెండాలను పక్కన పెట్టి బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఐకమత్యంతో పోరాటం చేసి రిజర్వేషన్లను సాధించుకోవాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బీసీ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, బీసీ జిల్లా నాయకులు డ్యాగం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేష్ కుటుంబానికి నాయిని శ్రీనివాస్ పరామర్శ

కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని సబ్ స్టేషన్ పల్లికి చెందిన మాచర్ల మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కాగా శుక్రవారం కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట గడ్డం కొమురయ్య, కొర్ర శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ములుగు వార్త

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పైన హైకోర్టు స్టే ఇవ్వడం బిజెపి పార్టీ తప్పిదం.

సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు.



**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ ములుగు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ముత్యాల రాజు సిపిఐ పార్టీ మండల సమితి కార్యదర్శి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో బీసీలకు 42!! బిల్లును పెట్టి ఆమోదించి. నాప్పటికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో మద్దతు తెలియజేసి కేంద్ర ప్రభుత్వానికి పంపితే నేటి వరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా. కాలయాపన చేస్తూ బీసీలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకు కొరకే వాడుకుంటూ. బీసీలను మోసం చేస్తుందన్నారు. హైకోర్టు వేయడం కేంద్ర ప్రభుత్వ నిరక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. కావున బిసి ప్రజలందరూ బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని ఈ సమావేశంలో సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మంకిడి కృష్ణ మామిడి నటరాజ్. బుడిమే సదయ్య శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలి

వెంకటాపూర్ ఏపీఓ ఎం రాజు



**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో 100 రోజుల ఉపాధి హామీ పథకానికి సంబంధించిన జాబ్ కార్డులు కలిగిన ఉపాధి వేతన కార్మికులు తమ గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తప్పనిసరిగా ఈ కెవైసి అప్డేషన్ చేయించుకోవలసిందిగా మండల ఏపీవో మాలోత్ రాజు ఉపాధి కార్మికులను కోరారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ లతో కలిసి ఈ కేవైసీ ఎలా చేస్తున్నారని పరిశీలించారు. అనంతరం రాజు ఉపాధి కార్మికులతో మాట్లాడారు. ఈ కేవైసీ అప్డేషన్ చేయించుకోని కూలీలు ఇకపై ఉపాధి హామీ పథకం కింద పనులకు హాజరు కావడం లేదా పనులు పొందడం సాధ్యంకాదు అని అన్నారు. కూలీలకు వ్యక్తిగత పనులకు సాంక్షన్ చేయడం కూడా కుదరదు అని అన్నారు. మండలంలోని ప్రతి జాబ్ కార్డు దారులు తమ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్ ను వెంటనే సంప్రదించి ఈ కేవైసీ అప్డేషన్ పూర్తి చేయించుకోవాలి అని తెలిపారు. చనిపోయిన వ్యక్తుల పేర్లు, పెళ్లయి అత్తగారింటికి వెళ్లిన మహిళల పేర్లు మొదలైన వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలియజేసి జాబ్ కార్డు నుండి తొలగించు కోవలసిందిగా కోరారు. అదేవిధంగా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలకు అందుబాటులో ఉండి ఈకేవైసీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈసీ జనగాం సురేష్, టి ఏ లు రాజేష్, సురేష్, కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు కూలీలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన తాటిపల్లి గురుకుల విద్యార్థులు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ, ఖో ఖో అండర్ 17 ,14 పోటీలకు ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, అండర్ 17 లో కబడ్డీ పోటీలలో మనీషా, ఖోఖోలో రేవంత్ ,సంజన, వాలీబాల్ లో దర్శిని ,అక్షయ, అక్షిత, కబడ్డీ అండర్14 లో యశస్విని ,హారిక అండర్ 14 లో సంజన ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు,

## రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసం తేటతెల్లమైంది

ఉద్యమకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య



**ములుగు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఆరోపించారు. న్యాయ స్థానంలో నిలబడని జీఓతో మభ్యపెట్టారు. కేంద్రంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక ఎన్నికలను వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంది. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రిని బదనాం చేయడం సరైన పద్ధతి కాదు

వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ చైర్మన్ మూడ్ వీరేష్ నాయక్



**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42!! రిజర్వేషన్లపై హై కోర్టు స్టే విధించడంపై ప్రతిపక్షాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బద్నాం చేస్తూ విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ ఎస్టిసెల్ చైర్మన్ మూడ్ వీరేష్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పిస్తే ఒర్వుకోలేని పార్టీలు బి.ఆర్.ఎస్.మరియు బీజేపీ పార్టీలని అన్నారు.బీసీలకు 42!! రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడం రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనమని బీసీలకు సమాన వాటా కల్పించాలను కోవడం తప్పా బీసీలకు రాజకీయ పదవులు దక్కాలని కోరుకోవడం రేవంత్ రెడ్డి తప్పా, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ వాటా కావాలని గవర్నర్ ని కోరితే ఎందుకు ఆమోదం తెలపలేదని ఆన్నారు.బీజేపీ పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీసీ అని చెప్పి ఇప్పుడు బీసీలకు రాజకీయ వాటా ఎందుకు కల్పిస్తలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద విరుచుకుపడుతున్న బి.ఆర్.ఎస్.పార్టీ బీజేపీ ఆమోదం తెలుపలేదని ఎందుకు ప్రశ్నించట్లేదు. ఇకనైనా బీసీల కొరకు పోరాడిన ఏకైక వ్యక్తి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమం కోసం కొత్త ఆవిష్కరణలతో నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి. ఇకనైనా బీజేపీ మరియు బి.ఆర్.ఎస్.పార్టీలు తమ డ్రామాలను ఆపాలని వీరేష్ నాయక్ హెచ్చరించారు.

## రామప్పలో హెరిటేజ్ క్యాంపు

ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :



వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 క్యాంపులో ఈరోజు ఉదయం యోగ క్లాసెస్ నిర్వహించడం జరిగింది. తర్వాత ప్రొఫెసర్ పాండురంగారావు కాకతీయుల మీద ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ప్రొఫెసర్ కె విజయబాబు కాకతీయ టెంపుల్స్ మీద వాటి విశిష్టత గురించి వివరించారు. ఆ తర్వాత వేద కుమార్ చైర్మన్ డెక్కన్ హెరిటేజ్ అకాడమీ హెరిటేజి నిర్వహణ కాపాడుట వాటి గురించి తెలంగాణలోని చరిత్రను ఏ విధంగా వెలికి తీయాలే వాటిని ఏ విధంగా మనం కాపాడుకొని భావితరాలకు అందించాల్సి ఉంటుంది అనే అంశం మీద ప్రసంగించారు. ఆ తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కెపి రావు ఆర్కియాలజికల్ వేషం పురావస్తు తవ్వకాలు ఏ విధంగా చేస్తారు. ఎక్కడెక్కడ త్రవ్వకాలు జరిపిన ఏ విధంగా మన టెంపుల్స్ ని మన చరిత్రను ఎప్పుడు ఎన్ని వేల సంవత్సరాల క్రితం ఉన్నది అని ఏ విధంగా కనుక్కోవచ్చు అనే అంశం మీద క్లియర్ గా ఉపన్యాసించారు. మరియు 40 మంది శిక్షణ తీసుకుంటున్న వాలంటీర్స్ రామప్ప టెంపుల్ మీద చిన్న ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ ని ప్రొఫెసర్ పాండురంగారావు మరియు డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కి సమర్పించారు.

## జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడిని ఖండిస్తూ నిరసన ఉద్యమాలకు సిద్ధపడదాం

ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాల్ల రమేష్ మాదిగ



**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు ములుగు జిల్లా కేంద్రంలో మునిసిపల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ఇన్చార్జ్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి చాతల్ల రమేష్ మాదిగ మాట్లాడుతూ భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ములుగు జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నల్లజెండాలతో చేయాలని ఈనెల 13న సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ లో నిరసన ప్రదర్శనతో పాటు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించాలని కోరుతూ అదేవిధంగా ఈ నెల 17న జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు చేస్తూ అనంతరం తహసీల్దారులకు వినతి పత్రాలు సమర్పిస్తూ ములుగు జిల్లాలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేస్తూ ఈనెల 22న రాష్ట్ర రాజధాని చలో హైదరాబాద్ జిల్లా నుండి వేలాదిమంది భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే మేధావులు ప ప్రజలకు ప్రజాస్వామిక వాదులు మేధావులకు పిలుపునిచ్చారు.సమావేశంలో మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ఇన్చార్జ్ మంచోదు చంద్రమోళి మహాజన్. ములుగు, మల్లంపల్లి మండలాల ఇంచార్జ్ కల్లె పెల్లి రమేష్ మాదిగ వెంకటాపురం నూగూర్ వాజేడు మండలాల ఇంచార్జ్ వావిలాల స్వామి మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, జిల్లా కార్యదర్శి పెండ్యాల సుందర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ఇన్చార్జ్ మంచోజు చంద్రమోళి మహాజన్ వృద్ధుల సంక్షేమ హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ ధారుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ వినుకొండ రాజిరెడ్డి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు ప్రభుదాస్ మాదిగ, గోవిందరావుపేట మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలి మాదిగ మండల నాయకులు సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఏటూర్ నాగారం మండల అధికార ప్రతినిధి పరికి నరసింహారావు మాదిగ, మండల నాయకులు పరికి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పశువుల కాపరి మృతి.

**వెంకటాపురం ప్రభాత వార్త,** వెంకటాపురం



మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన ముర్రం సమ్మయ్య (46) అనే గిరిజనుడు గురు వారం నాడు కొండాపురం గ్రామ శివారు సమీపంలో పశువులను మేపుతుండగా మధ్యాహ్నం సుమారు 3:00 గంటల సమయంలో వర్షం కురుస్తుండగా ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురై శరీరం మీద అక్కడక్కడ గాయాలై స్పృహ కోల్పోగా, అది తెలుసుకొని మృతునికి వరుసకు కొడుకు అయిన ముర్రం విద్యాసాగర్ మృతుడిని చికిత్స నిమిత్తం చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం భద్రాచలంలోని మిమ్స్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా మృతుడు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 3:00 సమయంలో చనిపోయినాడని వైద్యులు ధృవీకరించినారని ఫిర్యాదారుడు ముర్రం విద్యాసాగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వెంకటాపురం ఎస్సై తెలిపారు.

# బిజెపి, బిఆర్ఎస్ కలిసె రిజర్వేషన్లు అడ్డుకున్నది

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 43శాతం రిజర్వే షన్ల పై హై కోర్టు స్టే,,**
**ప్రతిపక్షాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బద్నాం చేసె,**
**సి ఎం పై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదు,,..**
**రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలు కాంగ్రేసు మండల కమిటి ద్వజం,,**



**మేడారం ప్రభాతవార్త 10** బిజెపి ,,బి ఆర్ ఎస్ లు కలిసె రిజర్వేషన్లు అడ్డుకున్నారని కాంగ్రేసు ఘాటుగా విమర్శించింది, మండలకేంద్రమైన తాడ్వాయిలో మండలకమిటి సమావేశం నిర్వహించారు ఈరోజున తాడ్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ గారు , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పిస్తే ఓర్చుకోలేని పార్టీలు బిఆర్ఎస్ , మరియు బీజేపీ పార్టీలు అని అన్నారు.బీసీలకు 42శాతంరిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడం రేవంత్ రెడ్డి గారి దార్శనికతకు నిదర్శనం , అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలని రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటానికి అందరూ సెల్యూట్ చేయాలని కోరారు.బీసీలకు సమాన వాటా కల్పించాలనుకోవడం తప్పా అని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను డిమాండ్ చేశారు. బీసీలకు రాజకీయ పదవులు దక్కాలని కోరుకోవడం రేవంత్ రెడ్డి తప్పా, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ వాటా కావాలని గవర్నర్ ని కోరితే ఎందుకు ఆమోదం తెలపలేదు,బీజేపీ పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారే బీసీ అని చెప్పి ఇప్పుడు బీసీలకు రాజకీయ వాటా ఎందుకు కల్పిస్తలేదు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద విరుచుకుపడుతున్న బి.ఆర్.ఎస్.పార్టీ బీజేపీ ఆమోదం తెలుపలేదు అని ఎందుకు ప్రశ్నించట్లేదు ఎద్దేవా చేశారు.ఇకనైనా బీసీల కొరకు పోరాడిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే అని ద్వజమేత్తారుఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, రంగర బోయిన జగదీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు మొక్క దుర్గయ్య , తుమ్మల మల్లేష్ , శ్రీ రాం, ఎండీ రహమాన్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీసీల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ బిజెపికి లేదు

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రఘు**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 10:** బీసీల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు లేదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు .శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన చట్టమే బీసీలకు ఉరితాడై అన్యాయం జరిగిందని ,గతంలో బీసీ రిజర్వేషన్లను తగ్గించి బీసీలను అణగదొక్కింది భారాస కాదా అని ప్రశ్నించారు.బీసీల నోటికాడి ముద్దను అడ్డుకుంటున్నది భాజపా, భారాస నాయకులు అని మండిపడ్డారు.బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించ కుండా బిజెపి అడ్డుకుంటుందని విమర్శించారుభారాస, భాజపాలకు చిత్తశుద్ధి ఉంటే హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదు అని ప్రశ్నించారు బీసీలకు 42!! రిజర్వేషన్ల అమలుకు కృతనిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో బూటకమంటూ భాజపా, భారాస నాయకులు విమర్శించడం హాస్యాస్పదం అని,గత పదేండ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉండి బీసీల కోసం ఎందుకు మాట్లాడలేదు అని ప్రశ్నించారు.బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పని సరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం అని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మన్ దేవులపల్లి విజయ్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు,మండల సోషల్ మీడియా సోదారి హరీష్,మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్,గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, మాజీ వార్డ్ కొండగొర్ల నర్సింహులు, గ్రామ యూత్ అధ్యక్షులు దుర్గం శేఖర్, దుర్గం అర్జున్, దుర్గం రామ్మూర్తి,అల్లంల మహేష్, ములకల శ్రీను, జాడి సత్యనారాయణ,వలస ప్రభాకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిరెల్లి చెరువుల్లో యువకుడు గల్లంతు

**యువకుడిప్రాణం తీసిన ఈత సరదా,,బీరెల్లి గ్రామస్తుడి అంతక్రీలకు వెల్లివస్తూ చెరువులో దిగె,బీరెల్లి గ్రామంలో విషాద చాయలు,,చెరువులో గాలించిన ఆర్ డి ఎఫ్ బృందాలు,,**

**మేడారం ప్రభాతవార్త ఫ్లీ 10** స్నేహితుడి అంతక్రియలకు వెల్లివస్తూ చెరువులో దిగి యు వకుడు గల్లంతయ్యాడు ,ఈసంఘటన మండలంలోని బీరెల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు బీరెల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు మృతిచెందితె అతని అంతక్రియలకు గ్రామస్తులతో పాటు గ్రామంలోని కొందరు యువకులు వెల్లారు. బీరెల్లిలోని ఊరుచెరువు శివారులోని భూమిలో దాహనం చేసి తిరిగి చెరువు వద్దకు చేరుకున్నారు. చెరువులో దిగిస్నానం చేద్దామని నిశ్చయించుకున్నారు. ఈక్రమంలో ఆరుగురు వ్యక్తులు చెరువులో దిగిస్నానం చేసి ఒడ్డుకు చేరుకున్నారు. అందులో మంకిడి పవన్( 20) అనె యువకుడు బయటకు రాలేదు,మిగతా వాళ్ల పవన్ కోసం వెతకగా ఆచూకి లభించలేదు, ఈవిషయం బీరెల్లి గ్రామంలో తెలిసింది. తాడ్వాయి పోలీసులకు తెలపగా అర్ డి ఎఫ్ బృందాలను నాటుపడవను పంపించారు. ఆ పడవద్వార చెరువులో గాలిస్తున్నారు. బిరెల్లి ఎస్టికాలనికి చెందిన మంకిడి లక్ష్మయ్య, లక్షి మ్మలకు ఇద్దరు పిల్లలు కలరు, కూతురు పెద్దది కుమారుడు చిన్నవాడు పవన్ కుమారుడు చెరువులో మృతిచెందడంతో తల్లిదండ్రులు రోదించసాగారు బీరెల్లిగ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. స్నేహితుడి అంతక్రియలకు వెల్లివస్తు అనంతలోకాలకు వెల్లిన సంఘటన కలకలం రేపింది. ఈసంఘంటన మండల వ్యాప్తంగా తెల్సింది పోలీసులు అప్రమత్త మయ్యారు, గ్రామస్తులంతా ఈ సంఘటనతో ఆశ్చర్యపోయారు, చెరువులో స్నానానికి దిగిన యువకుడు దుర్మరణం చెందడం అందరిని కలచివేసింది,

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకించడం దారుణం

**తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ**

**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, గవర్నర్‌కు బిల్లు పంపి జీవో నెంబర్ 9ను జారీ చేసింది. ఈ నిర్ణయం బీసీ సమాజానికి న్యాయం చేస్తుందని అన్ని వర్గాలూ ప్రశంసిస్తున్న వేళ, రెడ్డి జాగృతి సంఘం కోర్టును ఆశ్రయించడం తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇది యావత్ బీసీ సమాజాన్ని అవమానించినట్లే భావించా లని ఆయన అన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు ఏ బీసీ నాయకుడైనా, ఏ సంఘమైనా కోర్టుకు వెళ్లలేదని, 8!! లేని వర్గాలకు 10!! రిజర్వేషన్ ఇచ్చినా బీసీలు నిశ్శబ్దంగా ఉన్నారన్నారు. ఇప్పుడు 52!! పైగా ఉన్న బీసీలకు 42!! రిజర్వేషన్లు ఇవ్వగా, కక్షతో రెడ్డి జాగృతి కోర్టుకు వెళ్లడం దుర్మార్గం." అని విమ ర్శించారు. బీసీ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధమవు తున్నాయని తెలిపారు. "మండల కమిషన్ రిజర్వేషన్ల కోసం గతంలో ఏకతాటిపైకి వచ్చినట్లే, ఇప్పుడు కూడా అన్ని బీసీలు ఒకటై రిజర్వేషన్ హక్కుల కోసం మళ్లీ బరిలోకి దిగాలని, 52!! ఉన్న బీసీలు ఐక్యమైతే, 10!! లేని అగ్రవర్ణాలు ఇకముందు ఏ ఎన్నికల్లోనూ గెలవలేరని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచిన అగ్రవర్ణ నాయకులు ఇప్పుడు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని దీనిని యావత్ బీసీ సమాజం గమనించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఏటూర్‌నాగారం వార్త

# క్రీడాకారులకు వాలీబాల్ నెట్టు అందజేత

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 10:**



మండలంలోని శంకరాజు పల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకువాలీబాల్ మరియు నెట్టు ను రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ శుక్రవారం అందజేసి క్రీడలను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ క్రీడలు యువతకు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయని, క్రీడలు జట్టు స్ఫూర్తిని, సహకారాన్ని నేర్పుతాయనీ,యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొంటే భవిష్యత్తు మెరుగవుతుందనీ,క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తాయనీ, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయనీ అన్నారు.గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటి నీలాద్రి,పొలం వెంకటేష్,గడబోయిన రంజిత్, అత్కూరి నేతాజీ,గడిగా శ్రీకాంత్,తోలేం అర్జున్ ,గోడు ముకుందరరావు, పొలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదు .



**మంగపేట అక్టోబర్10, ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం బీసి రిజర్వేషన్ల పై చిత్త శుద్ధి తో ఉందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ హాజరై మాట్లాడుతూకామారెడ్డి లో జరిగిన భారీ బహిరంగ సభ లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం లో బీసీలకు మేమెంతో మాకంత అన్నట్లు దేశం లోనే మొదటిసారిగా రేవంతన్న చొరవ తో ప్రజా ప్రభుత్వం లో కులగనన చేసి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పిస్తే హైకోర్టు లో రెండు వారాల గడవు తో స్టే ఇస్తే ఓర్చుకోలేని పార్టీలు బి.ఆర్.ఎస్.మరియు బీజేపీ పార్టీలు నాయకులు సంబరాలు చేసుకోవడం పట్ల ఆంతర్యం ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలుపాలి అంటే మీ దృష్టిలో బీసీల రిజర్వేషన్ కు మీరు వ్యతిరేకం అని కుండబద్దలు కొట్టినట్లు అర్థం అవుతుంది,బీసీలకు 42శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎన్నికల్లో కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడం రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనం,బీసీలకు సమాన వాటా కల్పించాలను కోవడం బీసీలకు రాజకీయ పదవులు దక్కాలని కోరుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ వాటా కావాలని గవర్న ర్ని కోరితే ఎందుకు ఆమోదం తెలపలేదు,బీజేపీ పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీసీ అని చెప్పి ఇప్పుడు బీసీలకు రాజకీయ వాటా ఎందుకు కల్పిస్తలేదు రాజకీయ కోణం గా చూస్తూ బీసీలకు అన్యాయం చేయడం పద్ధతి కాదు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద విరుచుకుపడుతున్న బి.ఆర్.ఎస్.పార్టీ బీజేపీ ఆమోదం తెలుపలేదు అని ఎందుకు ప్రశ్నించట్లేదు అంటే బీజేపీ బీఆర్ఎస్ రెండు ఒక్కటే అని స్పష్టంగా అర్థం అవుతుంది ఇకనైనా బీజేపీ మరియు బి.ఆర్.ఎస్.పార్టీలు తమ డ్రామాలను ఆపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డితో పాటుగా జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

## మానసిక దివ్యాంగులకు ఉచిత వైద్య శిబిరం

**అక్టోబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ( వరల్డ్ మెంటల్, హెల్త్ డే) ను పురస్కరించుకొని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన "మిషనరీస్ ఆఫ్ ఛారిటి", కాశిబుగ్గ, వరంగల్ లోని మేథో దివ్యాంగులైన చిన్నారులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ మరియు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ హాజరై, మాట్లాడుతూ "మానసిక దివ్యాంగులను చేరదీసి, వారిని ఏ విషయంలోనూ తక్కువ చేసి చూడొద్దన్నారు. దివ్యాంగులకు సేవ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. న్యాయ సేవలు, సహకారం కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. భవిష్యత్తులో వీరికి కావలసిన అన్ని రకాల వైద్య



సేవలకు మమ్మల్ని సంప్రదించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, డిప్యూటి లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు, ఇంతెజార్గంజ్ సబ్ ఇన్స్పెక్టర్లు టీ.తేజ, ఎన్.వెంకటేశ్వర్లు డా.క్యూరీ, డా.అనూహ్య, సిస్టర్ సవీన మరియా, సిస్టర్ అంజలిక మరియా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేథో దివ్యాంగులకు పండ్లు, స్వీట్లను అందించి, వారితో కలిసి కాసేపు సరదాగా గడిపారు.

## వార్త కథనానికి స్పందన కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ బీసీ కాలనీవాసులు




**ధర్మసాగర్ అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ బీసీ కాలనీలో మురికి కాలువలు మట్టి రోడ్డు సమస్యపై ఎస్సీ బీసీ కాలనీలో మట్టి రోడ్డుతో అవస్థలు పారిశుద్ధ్య లోపం అన్న శీర్షికతో శుక్రవారం ప్రచురితమైన వార్త పత్రిక కథనానికి గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలసి వెళ్లి ఎస్సీ బీసీ కాలనీలోని మట్టి రోడ్డును గుంతలు లేకుండా చెత్త పిచ్చి మొక్కలు లేకుండా తీసివేసి మురికి కాలువలను శుభ్రం చేయించారు.కాలనీవాసులు విష జ్వరాలు దోమలు ఈగలు క్రిమి కీటకాలు అనారోగ్యాల బారిన పడకుండా తమ కాలనీ నీ శుభ్రపరచినందులకు గ్రామపంచాయతీ అధికారులకు సిబ్బందికి తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వార్త పత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

**ఐనవోలు ప్రభాతవార్త,**

మండల కేంద్రంలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థా నంలో దేవాదాయ ధర్మదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీల పూలు అనిల్ కుమార్ ఆధ్వ ర్యంలో మహబూబాద్ శ్రీ లక్ష్మీ ్ర వెంకటేశ్వర సేవా సమితి స భ్యులు శుక్రవారం ఆలయ హుండీ లెక్కింపు చేపట్టారు. తేదీ 02.08.2025 నుండి 10.10.2025 వరకు 69 రో జులకు గాను హుండీల ద్వారా ఆదాయం రూ. 4,37,108 రాగా వివిధ అర్జిత సేవల టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదా యం రూ.16,33,533 లు కలిపి మొత్తం రూ.20,70, 641ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధి కారి కందుల సుధాకర్ తెలిపారు.హుండీలలో లభ్యమైన మి శ్రమ వెండి బంగారం సీల్ చేసి తిరిగి



హుండీలో వేసినట్లు ఈ వో తెలిపారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగోని ప్ర భాకర్,ధర్మకర్తలు,కానిస్టేబుల్స్ రమేష్,రాజు,పరమేశ్వరి,అ ర్చక సిబ్బంది, ఒగ్గు పూజా రులు తదితరులు పాల్గొ న్నారు.

# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీయాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి**

**పరకాల అక్టోబర్ 10 (ప్రభాత వార్త)**



మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ వైస్ ఎంపీపీ,బిఆర్ఎస్ పరకాల మండల అధ్యక్షుడు చింతరెడ్డి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి సూచన మేరకు మండల భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకాని 420 హామీలను ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ హామీలను నెరవేర్చకుండా బాకీ పడ్డ మొత్తాన్ని ఒకే దఫాలో చెల్లించాలని అర్హులందరికీ 24 నెలల బాకీలను చెల్లించాలని లేకపోతే ప్రజలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ దగా కోరు పాలన విధానంతో రాష్ట్రం అధోగతి పాలవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజులలోనే అమలు చేస్తామని చెప్పిందని, అయితే 700 రోజులు గడిచినా ఇప్పటికీ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సుకై మానవతా కృషి అన్న అంశం పై సదస్సు



**ధర్మసాగర్ అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నోబెల్ బహుమతులు 2025 సమాజ శ్రేయస్సుకై చేసిన మానవతా కృషి అను అంశంపై విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం మానవతా విలువలను చాటడం సమాజ అభివృద్ధిలో విద్య శాస్త్ర పాత్రను అవగాహన చేయడం లక్ష ్యంగా శుక్రవారం సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ప్రధాన వక్తగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర పర్యావరణ విభాగం కన్వీనర్ ధర్మ ప్రకాష్ విచ్చేసి మాట్లాడుతూ 2025 సంవత్సరానికి గాను వైద్యశాస్త్రం భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం సాహిత్యం శాంతి విభాగాలలో ఎంపికైన శాస్త్రజ్ఞుల విజేతల కృషిని విద్యార్థులకు తెలియజేసి ఈ శాస్త్రీయ ఆవిష్కరణలు రచనలు మానవ జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో అవి ప్రపంచశాంతికి ఆరోగ్యానికి సుస్థిర అభివృద్ధికి ఎలా దోహదపడుతున్నాయో వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవితా దేవి సురేష్ పద్మజ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం సిగ్గుచేటు

**బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ రజాక్**

**పరకాల అక్టోబర్ 10 (ప్రభాత వార్త)**

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను అగ్రవర్ణాలు అడ్డుకోవడం సిగ్గుచేటు అని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ రజాక్ ఒక ప్రకటనలో ఆరోపించారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. శాసనసభలో సైతం బిల్లు ఆమోదం పొంది గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు. దానిని గవర్నర్ ఆమోదం తెలుపకపోవడంతో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక ఎన్నికలకు ముందుకు పోయిందని గుర్తు చేశారు. దానిని జీర్ణించుకోలేక అగ్రవర్ణాల వారు హైకోర్టును ఆశ్రయించడం సమంజసం కాదన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం బీసీ కులస్తులకు తగిన న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు.బీసీల రిజర్వేషన్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కుమ్మక్కుతో బీసీ రిజర్వేషన్లను అడ్డంకుల పరిణామాలు చోటు చేసుకున్నాయని అన్నారు.బీసీలకు రిజర్వేషన్ల అవ ంలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు బడి ఉందని అన్నారు. ఇందులో భాగంగా అసెంబ్లీలో 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించి.. గవర్నర్‌కు పంపించడం జరిగిందన్నారు. కేంద్రం ఆమోదించకపోవడంతో అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. బీసీలు నిరాశకు గురికావద్దని అన్నారు. పార్టీ అందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు.



# బీసీలను వంచిస్తున్న రేవంత్ సర్కార్

**పరకాల అక్టోబర్ 10 (ప్రభాత వార్త)**

హైకోర్టు స్టే ఇవ్వడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను వంచించడానికి చేసిన ప్రయత్నంలో భాగమని మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ పై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించినట్లు తెలిపారు. ప్రభుత్వం జీవో నంబర్ 9 చట్టబద్ధత చేయడంలో విఫలమైందన్నారు. కేవలం బీసీలను మభ్య పెట్టడానికి మాత్రమే 42 శాతం రిజర్వేషన్ పేరుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత లాభం కోసం రేవంత్ రెడ్డి ఆడిన డ్రామా తేలిపోయిందన్నారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల మీద నిజంగా చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చట్టసభలో 9 షెడ్యూల్లో చేర్చడానికి తమ పోరాటాన్ని కొనసాగించాలన్నారు. తెలంగాణ హైకోర్టులో ఈ జీవో చెల్లదని తెలిసి బీసీలను మోసం చేయడానికి అబద్దపు జీవో 9ను తీసుకువచ్చి గత నాలుగు నెలలుగా డ్రామాలు చేసి విఫలమైందన్నారు. హైకోర్టు స్టే ప్రభుత్వ నిజస్వరూపానికి ప్రభుత్వం బీసీలకు ఇచ్చే 42 శాతం మీద వారి నిజాయితీ తేలిపోయిందన్నారు. అబద్దపు జీవోలతో బీసీలను మోసం చేయకుండా చట్టబద్దత కోసం 9 షెడ్యూల్లో చేర్చడం కోసం ప్రభుత్వం ఇప్పటికైనా నిజాయితీని నిలుపుకోవాలని చెప్పారు.



# ఇదేం పని దామోదరా

## వాస్తవాలు రాస్తే ఇంత రాద్ధాంతం ఎందుకు తెలివి తక్కువ తనంతో చేసిందే మోసం ఆపై కోపమా తప్పును కప్పి పుచ్చుకోడానికి ప్రెస్ మీట్ పెట్టి మరో తప్పిదం కార్పొరేటర్ తీరుపై అగ్రహిస్తున్న ప్రజలు ప్రజా సంఘాలు

వరంగల్ సిటీ అక్టోబర్ 10 ప్రభాతవార్త

అధికారంతో కొందరికి కళ్ళు మూసుకు పోతే మరి కొందరికి అహంకారంతో కళ్ళు మూసుకు పోతాయి. చేసిందే తప్పు పని దానికి తోడు కాలు కాలిన పిల్లిలా అవగాహన రహితంతో చిందులు వేయడం. అంగభలం ఆర్థిక భలం అధికార భలంతో కళ్ళు మూసుకు పోయినా ఓ కార్పొరేటర్ కోరి మరీ చిక్కుల్లో కూరుకున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా పేద ప్రజల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పక్కదారి పడుతున్నాయి. ఇదే కోవలో గ్రేటర్ వరంగల్ 38 వ డివిజన్ కార్పొరేటర్ అక్రమంగా పొందాడు. విలాసవంతమైన భవనంలో నివాసం ఉంటున్న కార్పొరేటర్ కుటుంబం కిరాయి ఇంట్లో ఉంటున్నామని అప్లికేషన్ చేసుకున్నారు. దానికి ప్రభుత్వం అధికారులు మరో అడుగు ముందుకేసి పక్కా ఇల్లు లేదని రిపోర్ట్ ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు అనుమతి ఇప్పించారు. ప్రజా సమస్యలపై స్పందించాల్సిన ప్రజా ప్రతినిధుల మోసం బయటపడితే జీర్ణించుకోలేక పోతున్నారు.



చేసిందే తప్పుడు పని ఆపై సదరు కార్పొరేటర్ కుటుంబం చిందులేసి ప్రెస్ మీట్ పెట్టి దయ్యాలు వేదాలు వల్లించినట్లు చిందులు వేసారు. తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాలు విసిరి మరో సమస్యలో ఇరుక్కున్నారు. విషయం తెలిసిన కొందరు ఇదిగో సాక్ష్యాలు రాజీనామాకు సిద్దామా అని సామాజిక మాద్యమం వేదికగా కార్పొరేటర్ కుటుంబంపై ప్రశ్నల వర్షం కురిపించారు. చేసిందే మోసం కప్పి పుచ్చుకోకుండా కోరిమరీ చిక్కుల్లో కోరుకోవడం ఎందుకని స్వంత పార్టీ నేతలు సన్నిహితులు విమర్శిస్తున్నారు. పేద ప్రజలకు చెందాల్సిన ఇందిరమ్మ ఇండ్లను కార్పొరేటర్లే అక్రమంగా పొందడం ఏంటని ప్రజా సంఘాలు సామాజిక వేత్తలు ప్రశ్నిస్తున్నారు. ఇదే బాటలో మరి కొందరు కార్పొరేటర్లు ఉన్నారని ప్రచారం జరగడం నగరంలో చర్చనీయంసంగా మారింది.




# మహిళలు సమాచార హక్కు చట్టం పై అవగాహన పెంచుకోవాలి

## అంగన్వాడి కేంద్రాలలో ప్రత్యేక కార్యక్రమం

## ఐసిడిఎస్ ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి

వరంగల్ సిటీ అక్టోబర్ 10 ప్రభాతవార్త



మహిళలు సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి న్నప్పుడే సమస్యలపై పోరాటం చేయగలరనిఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి అన్నారు. శుక్రవారం 42 డివిజన్లోని అంగన్వాడీ కేంద్రాలలో మేరవాడ రంగసాపేట రంగసాపేట ఫోర్ అంగన్వాడి కేంద్రాలలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం ప్రతిజ్ఞ పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు వినీత యశోద, హైమావతి, ఆశ, ఆయాలు సరూప, జయ, ఏఎల్ఎంసి కమిటీ సభ్యులు పిల్లలు తల్లులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టంతో సుపరిపాలన

## జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్

వరంగల్ సిటీ అక్టోబర్ 10 ప్రభాతవార్త



ఆర్టీఐ ద్వారా ప్రజలకు సుపరిపాలన అందనుందని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ ఆన్నారు. రాష్ట్ర సమాచార కమీషన్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరంగల్ జిల్లాలోని పలు జూనియర్ కళాశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఏవీవీ జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలను శుక్రవారం అయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అవగాహన, చైతన్య కార్యక్రమం నిర్వహించారు. "ఆర్టిఐ ద్వారా సుపరిపాలన" అనే అంశం పై జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో సమాచార హక్కు చట్టం2005 పై వ్యాసరచన తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు . డిఐఈఓ డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ " సమాచార హక్కు చట్టం 2005 అనేది ప్రజలకు సమాచారాన్ని పొందడంలో వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి 20 సం. పూర్తయినందున ప్రభుత్వం పలు అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. ప్రభుత్వ పరంగా చేపడుతున్న పలు కార్యక్రమాలు, నిధుల కేటాయింపు తదితర అన్ని వివరాలు ఆర్టీఐ ద్వారా పొందవచ్చని అన్నారు. ప్రిన్సిపాల్ భుజేందర్, కార్యక్రమ నిర్వాహకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస రావు, అధ్యాపకులు అనిత, శ్రీధర్, జి శ్రీనివాస్ ,ఎస్ సంజీవ ,బి గోపి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పద్మకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 10 ప్రభాతవార్త :



ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ కె.పద్మజకు ఘనంగా సన్మానం చేశారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ మల్టీ డిసిప్లనరీ రీసెర్చ్ ఫౌండేషన్ ఇండో ఆసియన్ అలంటూరి డిస్టిబ్యూషడ్ ఫ్యాకల్టీ అవార్డు 2025ను డాక్టర్ కే.పద్మజకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బిక్షాలు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పరిశోధక విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొని ఘనంగా సన్మానించారు. డాక్టర్ కే.పద్మజా 27 సంవత్సరముల నుండి కంప్యూటర్ సైన్స్ఆచార్యులుగా పని చేస్తున్నారు. ప్రస్తుతం 15సంవత్సరముల నుండి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కొత్తగూడెంలో పనిచేస్తూ ఎంతోమంది ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత ్తుకు బంగారు బాటలు వేశారు. వీరు 2022లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్డీ పట్టా పొంది ఇప్పటివరకు దాదాపు 13జాతీయ అంతర్జాతీయ పరిశోధన పత్రాలను సమర్పించినారని తెలిపారు.

# స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకోకండి

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 10 ప్రభాతవార్త :

స్థానిక సంస్థలలో బీసీలకు కల్పించే 42శాతం రిజర్వేషన్ల ప్రయత్నాలను అడ్డుకోవద్దని కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జీవో నెంబర్ 9పై తెలంగాణ హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను అడ్డుకోటానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి కాబట్టి రిజర్వేషన్లను సాధించటానికి బీసీలుకూడా అడ్డుకునే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 2013లో, 2019లో, 2025లో కూడా ఒకేవర్గానికి చెందిన వారు చట్టాలలో ఉన్న లోపాలను అడ్డంపెట్టుకుని బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నంచేస్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని అభిప్రాయపడినారు. వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ తండు నాగయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించి రిజర్వేషన్ల సాధనకు సహాయ పడాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల సాధనకి బిల్లుపెట్టినా సవరణబిల్లు పెట్టినా జీవో జారీచేసినా రిజర్వేషన్లు సాధించలేకపోయింది కాబట్టి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ రిజర్వేషన్ల సాధనకు కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ పక్షాన భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడతామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిసి టీచర్స్ అసోసియేషన్‌కి చెందిన డాక్టర్ తిరునహరిశేషు, డాక్టర్ సుధీర్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ సతీష్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ చింతంప్రవీణ్, డాక్టర్‌రాజు, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ సునీత, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ సునీత, డాక్టర్ జోత్స్న, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ గిరి, డాక్టర్ కిరణ్, డాక్టర్ కవిత, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ కుమార్ , డాక్టర్ రమేష్, డాక్టర్ సదానందం, డాక్టర్ జెపి, డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కు

## భాదిత కుటుంబానికి అందజేసిన వరంగల్ పోలీస్ కమీషనర్

వరంగల్ క్రైం అక్టోబర్ 10 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదం మరణించిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా 5లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి. హతీరామ్ గత సంవత్సరం మే నెల 10వ తారీకున జరిగిన రోడ్డు ప్రమాదం మరణించాడు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న మైనర్ నిందితుడితో సహా ఇద్దరు అరెస్ట్

వరంగల్ క్రైం అక్టోబర్ 10 ప్రభాతవార్త



ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీల పాల్పడుతున్న ముగ్గురు నిందితుల్లో ఒక మైనర్ ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి 10గ్రాముల బంగారం, 13వేల రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని ఆత్మ కూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆరెస్ట్ కు సంబంధించి పరకాల ఏసీపీ సతీష్ బాబు, మీడియా సమావేశం వెల్లడించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఇన్స్ స్పెక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా బతుకమ్మ కుంట..

**- అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :**

బతుకమ్మ కుంటను వినియోగంలోకి తీసుకవచ్చేందుకు అభివృద్ధి పనులు అతిత్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి బతుకమ్మకుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోటి 50లక్షల రూపాయలతో ప్రారంభించిన బతుకమ్మకుంట అభివృద్ధి పనులు దాదాపు పూర్తఅయ్యాయని, మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంచతత్వపార్క్, బండ్ ప్లాంటేషన్ పనులను త్వరగా అయిపోతే బతుకమ్మకుంట ప్రజలకు ఆహ్లాద వాతావరణాన్ని కలిగిస్తుందన్నారు అలాగే పార్క్‌కి వచ్చే ప్రజలకు, చిన్నారులకు టీ, కాఫీ, స్నాక్స్ లాంటివి అందుబాటులో ఉండేలా ఎస్‌హెచ్‌జీ వారితో ఫుడ్‌కోర్ట్‌ను ఏర్పాటు చేయాలనీ డీఆర్‌డీఓకి కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



## పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



రెవెన్యూకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ బెన్షలోమ్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలు, ఎల్‌డీఎం, కలెక్టరేట్ ఏఓ తహసీల్దార్‌లతో రెవిన్యూకి సంబందించిన వివిధ అంశాలమీద కాన్ఫరెన్స్ హల్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణకి సంబందించి రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని త్వరగా అందించాలన్నారు. నష్ట పరిహారం చెల్లించేందుకు సంబంధిత రైతులబ్యాంకు వివరాలను సేకరించేందుకు వచ్చే సోమవారం నుండి శుక్రవారం వరకు గ్రామపరిపాలన అధికారులచే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. భూభారతి, సాధబైనమాకు సంబందించిన దరఖాస్తులను జాగ్రత్తగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలన్నారు. రెవిన్యూకి సంబందించిన పెండింగ్‌లో ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.

## సీఎంఆర్ రైస్ వెంటనే అందించాలి

**- మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ బెన్షలోమ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



సీఎంఆర్ రైస్‌ను వెంటనే అందించాలని జిల్లాలోని మిల్లర్లను జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశపు హల్‌లో జిల్లా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రా మిల్లర్స్‌తో రబీ రైస్, 2025-26ఖరీఫ్ సీజన్‌లో వచ్చే ధాన్యం దిగుమతిపై సమావేశం ఏర్పాటు చేశారు. రామిల్లర్లు ఇంకనూ ప్రభుత్వంకు పంపవలసిన 2024-25 రబీ బియ్యం వెంటనే అప్పగించాలని ఆదేశించారు. ప్రస్తుత సీజన్ 2025-26 ఖరీఫ్‌లో అందరికి ఆమోదయోగ్యంగా మిల్లర్ల అధ్యక్షులు కోరిన ప్రకారం ధాన్యం కేటాయింపు చేస్తామన్నారు. రామిల్లర్లు అందరు ప్రభుత్వ నిబంధన ప్రకారం బ్యాంకు గ్యారంటీ వెంటనే పౌరసరఫరాల డి.ఎం. కు సమర్పించాలని, అదేవిధంగా మిల్లర్ల అగ్రిమెంట్ కూడా వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిఎస్.ఓ సరస్వతి, ఏసీఎస్ఓ డిఎం, పౌరసరఫరాశాఖ డిటి సీయస్‌లు అదేవిధంగా జిల్లాలోని రామిల్లర్, బాయిల్డ్ మిల్లర్ల అధ్యక్షులు పెద్దివెంకటనారాయణ గౌడ్, బెల్దే వెంకన్న రామిల్లర్లు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమసంఘం మండల అధ్యక్షునిగా గుండేటి రామచందర్‌కు

**నర్మెట, అక్టోబరు 10 ప్రభాతవార్త :**

బీసీ సంక్షేమసంఘం నర్మెట మండల అధ్యక్షునిగా గుండేటి రామచందర్ నియామకం అయ్యారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర, జిల్లానాయకులు ఆర్.కృష్ణయ్య, జాతీయ అధ్యక్షుడు జజుల శ్రీనివాస్ గౌడ్, రవికృష్ణ ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దయ్య బీసీ సంక్షేమ సంఘం నర్మెట్ట మండలఅధ్యక్షులుగా మండలంలోని మచ్చుపహడ్ గ్రామానికి చెందిన గుండేటి రామచందర్‌ను నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జాయ మల్లేష్ యాదవ్, అభిగౌడ్, ప్రశాంత్ యాదవ్, మండలనాయకులు ఇట్టే బోయినరాజు, మామిడలా యాకయ్య, రాజేష్, రామక్రిష్ణ, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలను మోసంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బచ్చన్నపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త :**



బీసీలను మోసంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వంఅని బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన మండల నాయకుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచి మోసం చేస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తూ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకం అని, కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 9ని పెండింగ్‌లో ఉన్నా ఎలక్షన్ కోడ్ అని ప్రజలను మభ్యపెట్టి ఆందోళనకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందాఅని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి భయంతో తెలంగాణ ప్రజలను ఇబ్బం దులకు గురి చేస్తుందన్నారు. పార్టీ జనరల్ సెక్రెటరీ మినలాపురం జలంధర్, నాయకులు భాస్కర్, కుమార్, నరేష్ పాల్గొన్నారు.

## యుగంధర్ కుటుంబాన్ని పరామర్శించిన రాజయ్య

**రఘునాథపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన గాదె యుగేంధర్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి యుగేంధర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ యుగేంధర్ ప్రమాదవశాత్తు బ్రెయిన్‌డెడ్ కావడంతో ఆయన కుటుంబంచూపిన మానవతా దృక్పథం చాలా అభినందనీయం అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**బచ్చన్నపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో ఇటీవల మృతిచెందిన చల్ల నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను శుక్రవారం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈసందర్భంగా మృతుడికుమారులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చల్ల సుదాకర్రెడ్డి, రిటైర్డ్ ఆర్మీ జవాన్ చల్ల ప్రభాకర్‌రెడ్డి లు కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లనర్సిరెడ్డి, ఇజ్జగిరి రాములు, ఇప్ప శ్రీధర్‌రెడ్డి, చల్ల సురేందర్‌రెడ్డి, బత్తిని రాజలింగం, సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పలువురు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యడ లక్ష్మీప్రభాకర్

**రఘునాథపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త :**



రఘునా థపల్లి మండలకేంద్రంలోని చెందిన కడారి ఎల్లయ్య (బంగారి) అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని మండలకేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ లక్ష్మీప్రభాకర్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మినుముల వెంకట్‌రెడ్డి, కడారి రవి, బిర్రు సతీష్, కడారి ఐలయ్య, కడారి మహేందర్, శాగ శంకర్, కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో మేక పిల్లలు బలి

**రఘునాథపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త :**



వీధికుక్కల స్వైరవిహారంతో సుమారు 50వేల రూపాయల విలువగల మేకపిల్లలు కుక్కల చేతిలో బలయ్యాయని బాదితుడు బానోత్ జయరాం నాయక్ ఆవేదన వ్యక్తంచేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... రఘునాథపల్లి మండలంలోని పొట్టిగుబ్బడి గ్రామానికి చెందిన బానోత్ జయరాం నాయక్ వ్యవసాయం చేసుకుంటు కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఇదే సమయంలో ఇంట్లో ఎవరులేని సమయంలో మేక పిల్లల దొడ్డిమీద కుక్కలదాడిపట్ల ఏడు మేకపిల్లలను చంపేశాయిని, వాటి మీదనే ఆధారపడి జీవనం గడుపుతున్నట్లు జయరాంనాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# అగ్రవర్ణాల కుట్రను తిప్పి కొట్టాలి

**-చింతకింది కుమారస్వామి**

**నల్లబెల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

కులగనన ప్రతిపాదికన 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ తీర్మానంపై అగ్రవర్ణాల కుట్రలను బీసీ సంఘాలు ఏకతాటి పైకి వచ్చి తిప్పి కొట్టాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ జరిగే 42 శాతం రిజర్వేషన్కు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న అగ్రవర్ణాలకు సంబంధించిన ఫ్లాకార్డులను బస్టాండ్ కూడలిలో ప్రదర్శించారు ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనగా నిర్వహించి దానికి అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లు బీసీ లకు దక్కాలని అసెంబ్లీ సాక్షి గా తీర్మానం చేసినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రతో ఇటు గవర్నర్ అటు పార్లమెంటు తీర్మానం చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర గవర్నర్ కేంద్రానికి ఈ తీర్మానాన్ని పంపినప్పటికీ బీసీ రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించవలసిన బీసీ ప్రధాని అంటున్న మోడీ బీసీలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నాడని ఆయన దూయబట్టారు. బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం తోపాటు ప్రధాని



నరేంద్ర మోడీ అనుసరిస్తున్న నిరక్ష్య వైఖరికి కారణంగానే తెలంగాణలోని బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయి అన్నారు. బీసీలకు తక్షణమే రిజర్వేషన్లు అమలు జరగాలంటే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ఒకటే మార్గమని ఎందరో న్యాయ నిపుణులు, మేధావులు చెపుతున్న కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి ఆర్డినెన్స్ అని, ఒకసారి జీవో అని కాలయాపన చేస్తూ బీసీ ల లోని విభజించి పాలించే విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల విషయంలో తూతూ మంత్రంగా ఎన్నికల సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పుకుంటూ మరోవక్క ఎన్నికల్లో రిజర్వేషన్లు జీవో మీద అగ్రకులాలు న్యాయస్థానాలకు వెళ్లే అవకాశం కల్పించడం బీసీలను పూర్తిగా మోసగించడమే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు ప్రతిపక్షాలు బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అన్ని రాజకీయ పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ ద్వారా బలమైన ఉద్యమాన్ని నిర్మించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయడంతో పాటు నిర్విరామ పోరాటం చేసి సాధించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యమాల కంటే మరింత బలమైన ఉద్యమాన్ని జేఏసీ రూపంలో అందరినీ ఏకం చేసి రాజకీయాలకు అతీతంగా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి సాధించేవరకు ప్రతి బీసీ నాయకులు కార్యకర్తలు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ కడియాల కాంత్ కుమార్, మండల నాయకులు కోల లింగయ్య, మామిళ్ళ పెద్ద ఐలయ్య, జి రమేష్, నారాయణస్వామి, కె శ్రీను, చుక్క శ్రీనివాస్, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**నల్లబెల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు ఇంగోలి రాజమల్లు అనారోగ్యంతో మృతి చెందగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణాప్రతాప్‌రెడ్డి విషయం తెలుసుకుని రాజమల్లు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. ఈ పరామర్శలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, మండల కార్యదర్శి మర్రి నాగరాజు, ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి గౌడ్, యువ మోర్చా నందిగామ పార్టీ నాయకులు జంగిలి వెంకటరాజం పద్మ, గుగులోతు బిక్షపతి, మెడిపెల్లి రమేష్, భూక్యా



మండల నాయకులు తిమ్మాపురం శివ, నందిగామ గ్రామ బూత్ అధ్యక్షులు చెట్టుపెల్లి విజేందర్, ప్రభాకర్, చెన్నయ్య, కుమారస్వామి, రవి, పైడి తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి అమానుషం

**నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

భారతీయ ప్రజలకు అత్యంత గౌరవనీయమైన స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి మత ఉన్మాదపు వికృత చర్య అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సంపేట లోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం రవి మాట్లాడుతూ శాసన, అధికారిక వర్గం కంటే ఎంతో విలువ ఉన్న న్యాయ వ్యవస్థ పై దేశ ప్రజలకు నమ్మకం ఉన్నదన్నారు. సుప్రీంకోర్టులో నల్లకోటు రూపంలో ఉండి హిందుత్వ తాలిబాన్ అనాగరిక చర్య అని అన్నారు. భారత స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి అహింసను బోధించిన మహాత్మా గాంధీని అత్యంత కిరాతకంగా చంపిన గాడ్సే ను సన్మానం చేస్తామన్న చీకటి చరిత్ర గలిగిన ఆర్ఎస్ఎస్ భావజాలం ఇది అని అన్నారు. ఇటీవల రిటైర్ సుప్రీం కోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తున్న సమయంలో కూడా నేటి దేశ




హోం శాఖ మంత్రి బాధ్యత రాహిత్యమైన వ్యాఖ్యలు చేసి తన స్థాయిని దిగజార్చుకున్నారని, నైతికత ఉంటే తన పదవికి ఆనాడే రాజీనామా చేయాల్సిందని అన్నారు. దాని కొనసాగింపుగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై గౌరవనీయమైన నల్లకోటు లాయర్ రూపం తో చెప్పు విసరటం ఖచ్చితంగా హిందూ మతోన్మాదుల ఉన్మాద చర్య గా భావిస్తున్నామన్నారు. మను:ధర్మాన్ని నిలువెల్లా వంట పట్టించుకున్న హిందుత్వ శక్తుల ప్రోర్బలంతో దేశంలో మరెన్నోఅమానుషం దుర్ఘటనలు జరుగుతున్నాయని అన్నారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితో దేశ అత్యున్నత న్యాయస్థానానికి ఒక దళితుడు ప్రధాన న్యాయమూర్తిగా జీర్ణించుకోవటం లేదన్నారు. ఇలాంటి దుర్మార్గానికి వేరే వ్యక్తులు పాల్పడితే ఈపాటికి దేశం అట్టుడికి పోయేదన్నారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలను మొసలి కన్నీరు కార్చడం మానుకొని నిర్దిష్టమైన చర్యలు తీసుకొని ఈ లాంటి ప్లాను ప్రకారం జరుగుతున్న దాడులు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంల్ )మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు డివిజన్ నాయకులు ధార లింగయ్య మాడా అశోక్ కత్తుల కొమరయ్య సింగన బోయిన కట్టయ్య మండల నాయకులు గట్కొప్పుల రవి సుధాకర్, రవి జంపయ్య వెంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# సమాచార హక్కు చట్టం ఆయుధం లాంటిది

**చెన్నారావుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం ఆయుదం లాగా పనిచేస్తుందని ఉప్పరపల్లి పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ అన్నారు. సమాచార హక్కు చట్టం 20 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఉప్పరపల్లి పాఠశాలలో సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈ చట్టం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటుందన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టానికి ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. అవినీతిని ఎండగట్టి బాధితులకు న్యాయం చేయడమే చట్టం ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ చట్టం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, సిహెచ్ మాధవి, కే.మాధవి, రమాదేవి, హంస రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు పాపయ్యపేట స్కూల్ విద్యార్థి ఎంపిక

**చెన్నారావుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి బోడ అశ్వంత్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం వి.ప్రభాకర్‌రావు తెలిపారు. ఇటీవలే స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పాఠశాల స్థాయి అండర్ 14 పిఎస్ విభాగంలో విద్యార్థి ప్రతిభ చాటాడన్నారు. త్వరలో జరుగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగాల్లో ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కేవి.రమణారావు, కృష్ణమూర్తి, బిక్షపతి, హరి, షహేదా, శ్రీనివాస్, మధుబాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు రాములు, తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ఖనాపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



ఖానాపురం మండలం లోని బుధరావుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ చైర్మన్ మండవ లక్ష్మణ్ రావు (78) అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ,మాజీ ఎంపీపి తక్కళ్ళపెల్లి రవీందర్‌రావు పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఎల్ది శ్రీనివాస్, పరిటాల నాగేశ్వర్‌రావు, పలస రమేష్, పోడుపు గంటి మధు, ఎడ్ల భిక్షంరెడ్డి ,చాగంటి వెంకటేశ్వర్లు, బూర సుమన్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు

భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

జాప్యం లేకుండా సీఎం పిఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి అన్నారు. భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం పిఎఫ్ మరియు పెన్షన్ కి సంబంధించిన లావాదేవిలు అన్నీ సీ కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్టు తెలిపారు. అలాగే కొత్తగా సీఎం పిఎఫ్ మరియు పెన్షన్ కి సంబంధించిన క్లెమ్స్ ని త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్ధతిని తీసుకురావడం జరిగినదని తెలిపారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్




గా సీఎం పిఎఫ్, పెన్షన్ కి సంబంధించిన క్లెమ్స్ ను సెటిల్ చేస్తున్నామని తెలిపారు . మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీఎం పిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చు అని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రయాజ్ ద్వారా సీఎం పిఎఫ్ మరియు పెన్షన్ కి సంబంధించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు చర్యలు తీసుకుంటున్న సీఎం పిఎఫ్ అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ కమిషనర్ గోవర్ధన్, ఏజిఎం సివిల్ వి.రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, రీజినల్ ఆఫీసు సిబ్బంది, ఇతర పర్సనల్ అధికారులు, అన్నీ గనుల సంక్షేమ అధికారులు, మరియు క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో పెంచాలి

భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి హై స్కూల్లో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సి హెచ్ జాన్సీ రాణి అధ్యక్షత వహించారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ … తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రవర్తన, చదువు పట్ల ఆసక్తి మరియు క్రమశిక్షణపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని వివరించారు. "పిల్లలు పాఠశాలలో నేర్చుకున్న విషయాలను ఇంట్లో కూడా పునరావృతం చేసేలా ప్రోత్సహించాలన్నారు . మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసి, టెలివిజన్ మరియు సోషల్ మీడియా వినియోగంపై తగిన నియంత్రణ వహించాలన్నారు . పిల్లలతో రోజూ కొంతసేపు మాట్లాడి, వారి సమస్యలు, అభిరుచులు తెలుసు కోవాలన్నారు. తల్లిదండ్రుల ప్రేమతో పాటు క్రమశిక్షణ కూడా అవసరం," అని తెలిపారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, సమయపాలన, మరియు పాఠశాల హాజరు విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## దివ్యాంగుల ప్రతిభను వెలికి తీయాలి

భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త




భూపాల్ పల్లి జిల్లా హెచ్ఎంఆర్ డేస్ దివ్యాంగుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈరోజులలో అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నవాళ్లు సమాజంలో సక్రమంగా నడుచుకోవడం లేదు. వారి కంటే ఈ దివ్యాంగులే గొప్పవారని వారిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది గనుక ఆ ప్రతిభను మనం గుర్తించి ప్రోత్సహించినట్లయితే వారు కూడా సమాజంలో ఉన్నతంగా జీవించేటువంటి అవకాశం ఉంటుంది కనుక అలాంటి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఇలాంటి దివ్యాంగులను ప్రభుత్వాలు అనేక పథకాల ద్వారా వారికి పేదోడు వాదోడుగా ఉంటున్నాయని వారిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సంస్థ నిర్వాహకులకు ఏదైనా పిల్లలకు సంబంధించిన అవసరాలు ఉంటే మా న్యాయ సేవాధికార సంస్థని సంప్రదించినట్లయితే మా వంతుగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జ్ అఖిల, ఇతర సిబ్బంది దివ్యాంగ పిల్లలు, హెచ్ఎంఆర్డిఎస్ నిర్వాహకులు రజితగారు , రాజయ్య గారు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనుమతి పత్రాలు తప్పనిసరి

### టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్

టేకుమట్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త:

ఇసుక రవాణా చేయు ట్రాక్టర్ వారు తెలుపు రంగులో ఉన్న కూపన్, నీలిరంగులో ఉన్న కూపన్ను తీసుకొని వచ్చి లోడ్ చేసుకున్నంతరం తెలుపు రంగులో ఉన్న కూపన్ ఒర్జినల్ ఒర్జినల్ పై లోడ్ ధ్రువీకరించే అధికారి సంతకం చేయించుకోవాలి. ఒరిజినల్ పేపర్ పై లోడు ధ్రువీకరించే అధికారి సంతకం లేకుంటే ట్రాక్టర్ను సీజ్ చేయడం జరుగుతుంది. ట్రాక్టర్లకు విధిగా నెంబర్ ప్లేటు, ఇన్సూరెన్స్, ట్రాలీ నెంబరు ఉండాలి. ట్రాక్టర్ డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవరు సెల్ఫోన్ వాడితే కఠిన చర్యలు తీసుకోబడుతుందని ఎస్సై దాసరి సుధాకర్ హెచ్చరించారు.

## ప్రొఫెసర్ నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పోషకులు, గోశాల నిర్మాణ, నిర్వహణ దాతలు జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆల్ ఇన్ వన్, మోడల్ పేపర్లను పదవ తరగతి విద్యార్థినిలకు శుక్రవారం అందజేశారు. మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బాలికలవసతి గృహం మేట్రిన్ జి మాధవి చేతుల మీదుగా రూ.5 వేల విలువైన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. గత 20 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు విద్యార్థి నిల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

కొడకండ్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త :



కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామంలో ఎంపీటీసీ క్లస్టర్ల సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు వెలికట్టే వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించగా, సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా కొడకండ్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీకాంగ్రెస్ కార్యకర్తకు, ప్రణాళికలు చేసుకొని నాయకులు ఒక్కొక్కరు సైనికులు లాగా పనిచేయాలని, ప్రతీకార్యకర్త ఇంటింటికీ వెళ్ళి ప్రచారం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న, అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ వాళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వారి ప్రచారాలను తిప్పికొట్టి పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కీసర సునీల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనర్సయ్య, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, నియోజకవర్గ యూత్ నాయకులు ధరావత్ రాజేష్‌నాయక్, ఏఎంసి డైరెక్టర్లు దేశగాని నాగరాజు, బత్తుల వెంకన్న, మండల మైనార్టీ నాయకులు ఎండి.కలీం, సీనియర్ నాయకులు సోమరపు శ్రీకాంత్, పసన శ్రీనివాస్, సోమయ్య, వెంకటయ్య, వెంకన్న, శ్రీనివాస్, రమేష్, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందే

### టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్

### భూపాలపల్లిలో ధర్నా, రాస్తారోకో

భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ)జిల్లా నాయకుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విషయాన్ని గమనించిన ఎస్సై సాంబమూర్తి ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తమ సిబ్బందితో వెళ్లి ధర్నా చేస్తున్న నాయకులను



బలవంతంగా లాక్కెళ్లి, అదుపులోకి తీసుకుని వదిలేశారు. ధర్నా సందర్భంగా టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణిచివేయడానికి పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించి ఉద్యమాన్ని అణిచివేసే విధంగా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఏం జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, 42 శాతం రిజర్వేషన్లపై అన్ని పార్టీలు తమ ద్వంద వైఖరిని ప్రకటిస్తున్నాయన్నారు. 64శాతం ఉన్న బీసీలు తమ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాకుండా దొంగ కారణాలు చెప్పి వెనకబడేస్తున్నారని విమర్శించారు. అన్ని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో లేదని, కావున ప్రజలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నేతలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు కరుణాకర్, చంద్రశేఖర్, సంతోష్, శ్రీను, వెంకన్న, సమ్మయ్య, నవీన్, అక్షయ్, సన్నీ, శంకర్రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

**-మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్**



మహబూబాబాద్, ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాను పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని అందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. జాతీయ యువజన పొగాకు రహిత 3.0కాంపెయిన్‌లో భాగంగా శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగం వలన దేశంలో ప్రతి ఏటా 13.5లక్షల మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు నియంత్రణకు నిబద్ధత, పొగాకు రహిత తరం అనే దార్శనికతకు అనుగుణంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పొగాకు రహిత ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పొగాకు రహిత విద్యాసంస్థలు, పొగాకు రహిత గ్రామాలను వారి సమ్మతిని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ ఏవో శ్రావణ్‌కుమార్, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ విజయ్‌కుమార్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, కె.వి రాజు, శారద, గీత, అనిల్‌బాబు, రవిచందర్, ప్రవీణ్, సుస్మిత, తబసుమ్ శరీన్, ప్రశాంత్, రాకేష్‌కుమార్, హరిబాబు, మానస తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వ క్యాంపెయిన్ విజయవంతం

**-జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



భారత దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జూలై1 నుండి సెప్టెంబర్ 30వరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన 90రోజుల మీడియేషన్ క్యాంపెయిన్ విజయవంతంగా జరిగినట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. శుక్రవారం జడ్జి మాట్లాడుతూ మొత్తం 56కేసులను మధ్య వర్తిత్వానికి నివేదించగా అందులో 14కేసులు ఇరుపక్షాల రాజీతో పరిష్కారమైయ్యాయన్నారు. వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి మధ్య వర్తిత్వం కూడా ఒక ప్రత్యమ్నాయ వేదిక అని కక్షిదారులకు తెలియజేయడంలో క్యాంపెయిన్ సఫలీకృతమైందన్నారు. 90రోజుల క్యాంపెయిన్ విజయ వంతం కావడానికి సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా పరిష్కార ప్రక్రియ ఇక ముందు కూడా కొనసాగుతుందని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు నిర్వహించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

దిపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు టపాసుల దుకాణాలు నిర్వహించుకోవాలని జిల్లా అధనపు రెవెన్యూ కలెక్టర్ కె.అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ టపాసులను విక్రయించుకోవాలన్నారు. అమ్మకాలు జరిగే ప్రదేశంలో ఫైర్ సెఫ్టీ, విద్యుత్ సెఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అన్నారు.

అదేవిధంగా సమాచార హక్కుచట్టం-2005 అమలు, వారోత్స వాల సందర్భంగా ప్రతి ఒక్కరు వారి వారి విభాగాలకు చెందిన సమాచార ధరఖాస్తులకు పారదర్శకంగా, వేగంగా సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమాచార వారోత్స వాలను జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహించి సమాచార హక్కుచట్టం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఒ హరిప్రసాద్, డియంహెచ్‌వో రవిరాథోడ్, రాఘవరెడ్డి, మోహన్‌రావు సంబదిత అధికారులు పాల్గొన్నారు.



## ఐటిఐ కళాశాలల్లో సీట్ల భర్తికై ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్10,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు ఈ నెల 10నుండి 17వరకు ధరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్.బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 5వ ఫెస్‌లో భర్తీ చేసేందుకు వాక్ ఇన్ అడ్మిషన్ ద్వారా అడ్మిషన్‌లు నింపబడుతాయని తెలిపారు. అడ్మిషన్‌ల భర్తీకై ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు వాక్ ఇన్ అడ్మిషన్‌ల భర్తి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మాణిక్యనగర్ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్10,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని మాణిక్యనగర్ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ డిఈ ఉపేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీ ఏర్పడి 20సంవత్స రాలు అయిందని ఇప్పటి వరకు కాలనీలో కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు హేమానాయక్, శ్రీనివాస్, తజ్జు, వెంకటేశ్వర్లు, భాస్కర్, ఖదీర్, గణేష్, రవి, అంజి, ధనలక్ష్మి, శశిరేఖ, వెంకన్న, ఇర్ఫాన్, షరీఫ్, అప్సర్, శ్రీను, సుందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్10,ప్రభాతవార్త:



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఇటీవల సూర్యాపేట జిల్లా తుంగతర్తిలో అనారోగ్యంతో మరణించారు. ఈ మేరకు శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురిళినాయక్, డిసిసి జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## కురవిలో దొంగల బీభత్సం

మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్10,ప్రభాతవార్త:



జిల్లాలలోని కురవి మండలకేంద్రంలో రాత్రికిరాత్రే పలు షాపుల్లో దొంగలు తలుపులు పగులగొట్టి నగదు ఎత్తుకెల్లి బీభత్సం సృష్టించారు. మండలకేంద్రంలోని సొసైటి గదుల్లో చోరికి పాల్పడ్డారు. వీరభద్రస్వామి ఆలయ సమీపంలోని సాయి ఆటోమోబైల్, శ్రీవినాయక ఫొటోస్,రేడియం వర్క్స్, హెచ్.ఆర్ సెల్ మార్ట్‌లలో వెనుక బాగాన తలుపులు పగులగొటారు. సాయి ఆటోమోబైల్ షాప్ నుండి రూ.10వేలు అపహరించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని పూర్ణచందర్ రెడ్డి మాట్లాడుతూ కురవిలో ఇలాంటి చోరీలు గతంలో అనేకం జరిగాయని, దొంగలను గుర్తించకపోవడంతో అనేక చోరీలు పునరావృతం అవుతున్నాయన్నారు. చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను తక్షణమే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల మండలంలో మరిన్న నేరాలు జరిగే అవకాశం ఉందన్నారు. కురవి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మానసిక రోగుల పట్ల సేవాభావం కలిగి ఉండాలి

**-డాక్టర్ జగదీష్**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్10,ప్రభాతవార్త:



సమాజంలోని మానసిక రోగుల పట్ల సేవాభావం కలిగి ఉండి వారిని గౌరవించాలని డాక్టర్ జగదీష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానసిక సమస్యలు ఉన్న వారిని సమాజం తిరస్కరించకుండా వారికి అండగా నిలువాలన్నారు. అదేవిధంగా వారికి సంరక్షణ అందించాలని మానసిక ఆరోగ్యాన్ని శారీరక ఆరోగ్యంతో సమానంగా చూడాలన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మత్తు పదార్థాలకు బానిసలైన మానసిక రోగులను గుర్తించి తర్వాత ఎదుర్కొనే పరిణామాలపై షార్ట్‌ఫిలింను ప్రదర్శించారు

## ప్రారంభమైన మండలస్థాయి క్రీడలు

చిన్నగూడూరు, అక్టోబర్10,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండల కేంద్రంలో శుక్రవారం అండర్-14,17 మండలస్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలను మండల విద్యాశాఖ అధికారి ప్రారంభించారు. ఈ క్రీడల్లో చిన్నగూడూరు, జయ్యారం కేజీబివి పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబర్చి మరిపెడలో అక్టోబర్ 14న జరిగే జోనల్‌స్థాయి క్రీడలకు 120మంది క్రీడాకారులు ఎంపికైయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు జక్కి నాగేశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సునిత తెలిపారు.

# ఆరోగ్యం మంచి సమాజానికి సోపానం

**జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధీరజ్ కుమార్**

**తొర్రూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మానసిక ఆరోగ్య సంరక్షణ హక్కు మాత్రమే కాదని, బాధ్యతగా తీసుకున్నప్పుడే మంచి సమాజం నిర్మితమవుతుందని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధీరజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, వైద్యాధికారి డాక్టర్ బి. నందనాదేవిలతో కలిసి జడ్జి మాట్లాడారు. మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమని తెలిపారు. మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా కనిపించినా... మానసికంగా బలహీనంగా ఉంటే జీవన గమనం లయ తప్పుతుందన్నారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలంటే మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం సరిగా లేకుంటే నేర ప్రవృత్తి పెరుగుతుందన్నారుడాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ మానసిక రుగ్మతతో బాధపడేవారు తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. ఔషధాలను క్రమం తప్పకుండా వాడడంతో పాటు వ్యాయామం, యోగాసనాలు, ప్రాణాయామం తదితరాలు చేస్తే మానసిక ఒత్తిడి మెరుగుపడుతుందన్నారు. ప్రధానంగా కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మీరాజ్ ,డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**తొర్రూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త**

బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకునే విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ నాయకులు ఈదురు ఐలయ్య కోరారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనం లో శుక్రవారం బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదురు ఐలయ్య మాట్లాడుతూ....బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యాలు ముందుకు రావడం లేదని, ఏడాదికి డే స్కాలర్ కు రూ. 28 వేలు, రెసిడెన్షియల్ కింద రూ. 42 వేలచొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కార్పొరేట్ విద్యాసంస్థలు భోజనం, దుస్తులు, పుస్తకాలు, వసతి వంటి సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రావడం లేదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని దళిత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూత అందించకపోతే చదువు మధ్యలోనే ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల బకాయిల చెల్లించి ఎస్సీ విద్యార్థుల విద్య సజావుగా సాగేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళనలను చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులుధర్మారపు వేణు, మాంకాళి సాయిమల్లు, దండంపెల్లి సైదులు, వేల్పుల ఐలయ్య, తూళ్ల వెంకన్న, యాకయ్య, బందు యాకయ్య, వెంకన్న, వెంకన్న, నాగేష్ రవి, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**నేలకొండపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

విద్యార్థినీ, విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, కల్చరల్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నెల 6వ తేదీ నుండి 10 వరకు జరుగుతున్న ప్రపంచ మెంటల్ హెల్త్ వారోత్సవాలలో భాగంగా కళాశాలలో మానసిక ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, సానుకూల ఆలోచనా విధానం ప్రాముఖ్యత పై సూచనలు ఇస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం, విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై సామాజిక మాద్యమాల ప్రభావం అనే అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జెడ్. మార్జియనా, ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రయోగాలు, ప్రాజెక్టులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా మాత్రమే జ్ఞానం

**తిరుమలాయపాలెం అక్టోబర్ 10 (ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రయోగశాలలో ప్రయోగాలు చేయడం ద్వారా అభ్యసనం అనే కృత్యానికి తగిన విధంగా సైన్సును అభ్యసిస్తున్నారని సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు తమ తరగతుల వారీగా ఉన్నటువంటి అన్ని రకాల ప్రయోగాలను చేస్తూ ఆయా అంశాలను నేర్చుకోవడం ద్వారా వారు ఆయా అంశాల పట్ల నిజజీవితంలో కూడా ఆయా అంశాలను అన్వయించుకొంటారని చెప్పారు. ఉదాహరణకు నిల్వ నీటిలో దోమలు పెరిగడం ద్వారా అనేకమైన వ్యాధులు వస్తాయి అనే అంశాన్ని ప్రత్యక్షంగా చూడడం ద్వారా, నేర్చుకోవడం వల్ల వారు నిజజీవితంలో కూడా అన్వయించుకొని తమ ఇంటి పరిసరాలలో నిల్వ నీరు ఉండకుండా చూసుకుంటారని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకుంటారని తెలిపారు. అదేవిధంగా పంట పొలాల పరిశీలన, నాట్లు వేయడం, కలుపులు తీయడం ఈ పనుల ప్రత్యక్ష పరిశీలన ద్వారా డిగ్నిటి ఆఫ్ లేబర్ ను తెలుసుకోవడం మరియు తాము రోజు తినే అన్నం రైతులు ఎంత కష్టపడితే వస్తుందో తెలుసుకోవడం ద్వారా ఎప్పుడు ఆహారాన్ని వృథా చేయరని, అన్ని పోషకాలతో కూడిన ఆహారాన్ని స్వీకరిస్తూ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని, విద్యతోపాటువిద్యార్థులకు ప్రయోగాలు ప్రాజెక్టు పనుల వలన బడికి ఆకర్షితమై క్రమం తప్పకుండా రోజు పాఠశాలకు వస్తున్నారని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కూసుమంచి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో శనివారం (నేడు) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాలేరు, కూసుమంచి ఏఈలో తావుర్యా, అశోక్ లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాలేరు సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మరమ్మతుల నేపథ్యంలో పాలేరు, నాయకన్ గూడెం, హత్యాతండ, వాల్యాతండ, మల్లాయిగూడెం, జుజ్జులరావుపేట, భోజ్యాతండ గ్రామాలలో ఎల్టీ లైన్, అగ్రికల్చర్ లైన్లలో మరమ్మతుల నేపథ్యంలో అంతరాయం ఉంటుందని ఏఈ బీ తావుర్యా తెలిపారు. అలాగే పోచారం సబ్ స్టేషన్ పరిధిలోని పోచారం, కిష్టాపురం గ్రామాలలో కూడా ఇంటి అవసరాలు, వ్యవసాయ వినియోగ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరా అంతరాయం ఉంటుందని కూసుమంచి ఏఈ అశోక్ తెలిపారు. వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

ఈనెల 11వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ కే.రామారావు వెల్లడించారు. శుక్రవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ కే.రామారావు మాట్లాడుతూ కొత్తకొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు నరికివేయటం తదితర పనుల కారణంగా కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు. దీని వలన కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, కోనాయిగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగుతుందని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు.




## గీత కార్మిక సంఘం అధ్యక్షునిగా యాదగిరి

**నరసింహుల పేట అక్టోబర్10 ప్రభాత వార్త**



నర్సింహుల పేట గ్రామ గీత కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు అధ్యక్షునిగా చలమల్ల యాదగిరి ఉపాధ్యక్షుడిగా మొగలగాని పురుషోత్తం తోపాటు 8 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు యాదగిరి పేర్కొన్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ తన ఎంపికకు కృషిచేసిన గీత కార్మిక సంఘం కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ గీత కార్మికుల సంఘ సమస్యలు పరిష్కరించడంతోపాటు గ్రామంలో తన సొంత ఖర్చులతో కంఠమహేశ్వరి ఆలయాన్ని నిర్మిస్తానని ఆయన పేర్కొన్నారు.

## క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం నుండి మంచి గుర్తింపు లభిస్తుంది

**విశిష్ట అతిథి డాక్టర్ ప్రమీల**

**నరసింహుల పేట అక్టోబర్ 10 ప్రభాత వార్త**




క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం నుండి మంచి గుర్తింపు లభిస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల పేర్కొన్నారు శుక్రవారం నర్సింహులపేట మండలం కొమ్మలమంచ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 69వ రాష్ట్రస్థాయి అండర్ 19 బాల బాలికల కబడ్డీ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామంలో కనుమరుగైపోతున్న క్రీడలను ప్రోత్సహించడంతోపాటు ఒక నైపుణ్యతతో కూడిన క్రీడా ప్రాంగణం ఆటాడే స్థలం క్రీడా మ్యాట్ పైన ఈ క్రీడలను నిర్వహించడం పట్ల క్రీడ నిర్వాకులను ప్రత్యేకంగా అభినందించారు ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించి ఉన్నతమైన స్థానాన్ని సంపాదించి మంచి పేరు పఖ్యాతలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు హెడ్మాస్టర్ వీరేశం వీరేశంఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ తోట సురేష్ ఎంఈఓ రామ్మోహన్రావు ఎస్ జి ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ గండి సత్యనారాయణ డి వై ఎస్ ఓ అధికారి ఓ జ్యోతి క్రీడోత్సవాల పర్యవేక్షకులు మాధవి బండారి వెంకటరత్నం దేవరకొండ చంద్రబాబు వరప్రసాద్ సతీష్ నరేంద్ర గౌడ్ సైదులు వరప్రసాద్ శంకర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ మల్లయ్య లక్ష్మయ్య లక్ష్మణ్ చంద్రబాన్ తదితరులు పాల్గొన్నారు.

## భిఆర్ఎస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం

**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

**ఇనుగుర్తి అక్టోబర్ 10 ప్రభాతవార్త**



బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం అని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి భిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడాతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో భిఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేస్తున్న ప్రభుత్వం

### గూడూరులో బిసి వర్గాల రాస్తారోకో



*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

బిసిలకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జారీ చేసిన జిఓపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ గూడూరులో బిసి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ సమాజంలో 56శాతంగా ఉన్న బిసిలు అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్నారన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం బిసిలకు లబ్ధి జరగకుండా, రాజకీయాధికారం లేకుండా అగ్రవర్ణాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. దీని ఫలితంగానే ఈనెల 9న హైకోర్టులో బిసి రిజర్వేషన్లపై స్టే విధించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది బహుజన సమాజం యొక్క ఆత్మగౌరవంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జిఓ 9 కు చట్టబద్ధత కల్పించడంలో జాప్యం చేస్తూ హైకోర్టులో స్టే రావడానికి కారకులయ్యారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం బిసిలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉద్యోగావకాశాల్లో బిసి విద్యార్థులు నష్టపోయారని ఆరోపించారు. పాలకులు కేవలం బిసిలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని, బిసి సమాజం మేల్కొని హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాస్తారోకో కారణంగా రహదారికి ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోగా ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకొని బిసి నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేసారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన బిసి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నూకల సురేందర్, మెరెడ్డి సురేందర్, ఆరె వీరన్న, నూకల ఉపేందర్, ఎండి రహీం, కాయితోజు దేవేంద్రాచారి, తండ శ్రీహరి, ఎదునూరు వెంకన్న, మేర్గు మల్లయ్య, బత్తుల లక్ష్మణ్, నామని సదానందం, వల్లెపు నాగరాజు, నూకల అశోక్, బత్తుల వెంకన్న, ఎలమందల రవీందర్, ముదురు భిక్షపతి, బొంత రాములు, పోతరాజు రవి, బండారు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ కు మాతృవియోగం

*పరకాల అక్టోబర్ 10 (ప్రభాత వార్త )*



పరకాల పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి మాతృమూర్తి, రేగూరి రంగమ్మ (80) శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. రంగమ్మ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈక్రమంలోనే శుక్రవారం రాత్రి ఆమె కన్నుమూశారు. రంగమ్మ మృతిపై బిఆర్ఎస్ కు చెందిన పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.ఆమె అంత్యక్రియలను శనివారం ఉదయం పరకాల పట్టణంలో నిర్వహించనున్నారు. రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి మృతి పై పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# బిసి రిజర్వేషన్ల జిఓను అడ్డుకున్న బిఆర్ఎస్

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించాలనే ధృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జిఓ జారీ చేస్తే ఈ ఘనత కాంగ్రెస్‌పార్టీకి పోతుందన్న కుట్రతో బిఆర్ఎస్ అడ్డు తగిలిందని, దాని ఫలితంగానే హైకోర్టులో స్టే వచ్చే పరిస్థితి ఏర్పడిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌లు ఆరోపించారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెడ్డి జాగృతి నాయకుడిని అడ్డం పెట్టుకొని జిఓపై కోర్టులో సవాల్ చేయించారన్నారు. ఇందుకు వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను ఓడించి వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి చెందిన బిజెపి కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు బిసి బిల్లుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రపతి ఆమోదం తీసుకొని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించాల్సిందిపోయి బిసిలకు తీవ్ర అన్యాయం జరగడంలో భాగస్వాములయ్యారని ఆరోపించారు. బిసి వర్గాలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎన్ని ఇబ్బందులెదురైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌తోనే స్థానిక ఎన్నికలు నిర్వహించి తీరుతారని అన్నారు. మండలంలో కాంగ్రెస్ నాయకులు గ్రూపులుగా విడిపోకుండా కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, కంకటి ఉప్పలయ్య, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, మండల మల్లేష్, కట్ల విష్ణు, తండ యాకాంబ్రం, శివకృష్ణ, కుమారస్వామి, అశోక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్10, ప్రభాతవార్త*

:కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షులై ఇంద్రియాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పావురాల మహేందర్ లతా యాదవ్,బలరాం యాదవ్,దయాకర్ యాదవ్,శీను యాదవ్, బందారపు రాజశేఖర్ గౌడ్,కందాల వంశీ స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, టింగిల్కర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని పాలక పార్టీలు

*అక్టోబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడంలో పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేదని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడానికి నిరసిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే 42 శాతం రిజర్వేషన్లు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా జీవో 9 తీసుకువచ్చి పూర్తి చట్టబద్ధ లేకుండా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి న్యాయస్థానంలో నిలబడకుండా చేసిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే బీసీలకు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజకీయ లబ్ధి కోసమే ఉపయోగించుకుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాలు అగ్రకులాలు చట్టసభలను శాసిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సామాజిక తరగతులను అణిచివేస్తున్నారని వారికి అండగా పాలక పార్టీలు పనిచేస్తున్నాయని ఈ క్రమంలో బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆ కుట్రలో భాగంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అంటూ కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఇలాంటి బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల సాధనకై రాజకీయాల కతీతంగా ఉద్యమించడమే ఏకైక శరణ్యమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ రిజర్వేషన్లను చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలను సంవత్సరాల తరబడి వాయిదా వేసి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ స్థానికంగా ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యే విధంగా చేస్తున్నారని అందుకని తక్షణమే బిసి రిజర్వేషన్ల పై విధించిన హైకోర్టు స్టేను ఎత్తివేయించి స్థానిక ఎన్నికలను నిర్వహించే విధంగా తగిన చర్యలను చేపట్టాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా నగర సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్, సుంచు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి, ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు, ఐతమ్ నాగేష్, మహమ్మద్ మహబూబ్ పాషా, జిల్లా నగర కమిటీ సభ్యులు మాలోత్ ప్రత్యూష, ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, హైమద్ , అప్పనపురి నర్సయ్య, నలివెల రవి, మంద అనిల్, రఘుపతి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు ధన్-ధాన్య కృషియోజన పథకం ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**- పథకానికి జనగామ జిల్లా ఎంపిక**

**- జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించిన కలెక్టర్**




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా రూపొందించిన ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషియోజన పథకాన్ని నేడు (శనివారం) ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించనున్నారని, ఈ పథకానికి జనగామ జిల్లా ఎంపికయ్యిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని నేడు ప్రధాన మంత్రి ప్రారంభించనున్న సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్ల గురించి శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీహాల్ నుండి వ్యవసాయ, గ్రామీణభివృద్ధి, మత్స్య, కో-ఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ గూగుల్ మీటింగ్ నిర్వహించి పలు ఆదేశాలను జారిచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలు, యువత, రైతులు, మహిళల జీవితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పీఎండీడీకెవై పథకం దోహదపడుతుందన్నారు. వ్యవసాయం మాత్రమే కాకుండా మత్స్యసంపద, పశుసంవర్ధకం తదితర రంగాలపై ప్రత్యేకదృష్టి పెట్టి స్కేల్, టెక్నాలజీ, సంస్థాగత బలాన్నిపెంచి తద్వారా అన్నిరంగాల్లో సమగ్రాభివృద్ధి కోసం ఈపథకం కింద జిల్లా ఎంపిక జరిగిందన్నారు. దీనిద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలలో స్థానిక జీవనోపాధి కల్పించి స్థిరమైన గ్రామీణ జీవనోపాధిని సృష్టించడం జరుగుతుందని, వచ్చే ఆరుసంవత్సరాల వరకు అమలయ్యే ఈపథకంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపట్టే వివిధరకాల కార్యకలా పాలకు సంబందిం చిన యాక్షన్ ప్లాన్‌ను రూపొందిస్తున్న మన్నారు. రేపు జరిగే పీఎండీడీకెవై ప్రారంభో త్సవ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారంగా ప్రజాప్రతి నిధులకు సమాచారం అందించాలని, అదేవిధంగా జిల్లాలోని అందరురైతులు, స్వయం సహాయక సభ్యులు, వ్యవసాయ అనుబంధ అసోసియేషన్ ప్రతినిధులు అందరూ పీఎండీడీకెవై ప్రారంభ ప్రసార కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వీసీలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, డిఆర్డీవో వసంత, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, జిల్లా ఉద్యనవనశాఖ అధికారి, ఎడీఎలు, ఎంఈఓ, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**అదునాతన సాంకేతిక కేంద్రం(ఏటిసి) ఆకస్మిక తనిఖీ**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**


విద్యార్థులు చేసే పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలని, నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని (ఏటీసీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లను, పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసినందున వాటిని సమర్థంగా ఉపయోగించి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. క్రమం తప్పక కళాశాలకు హాజరు కావాలని, ఎంపిక చేసుకున్న కోర్సుల్లో చక్కటి నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ జుామ్లా నాయక్ కలెక్టర్‌కు ఏటీసీలో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల వ్యవధిలో 6 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 244 మంది విద్యార్థులు నమోదు చేసుకునే అవకాశం ఉండగా ఇప్పటివరకు 172 మంది విద్యార్థులు నమోదు అయ్యారని వివరించారు. ప్రిన్సిపల్ జుామ్లా నాయక్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్ వికాస్ ఆధ్వర్యంలో జాతీయ బృందగీతల పోటీలు

**వరంగల్ సిటీ అక్టోబర్ 10 ప్రభాతవార్త**



విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తూ సంస్కార వంతులుగా తీర్చిదిద్దేందుకు భారత్ వికాస్ పనిచేస్తున్న కృషి అభినంద నీయమని, వరంగల్ జిల్లా విద్యాశాఖదికారి బి రంగయ్య నాయుడు అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ బృందగానాల పోటీలు వరంగల్ దేశాయిపేట రోడ్ లోని నాగార్జున ప్రైమ్ స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు వివిధ రంగాలలో పరిణితి సాధించాలని అన్నారు. బి వి పి వరంగల్ శాఖ అధ్యక్షుడు డా. సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ప్రారంభంలో ముఖ్యఅతిథిగా బివిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 బ్రాంచీలు వెయ్యి మంది సభ్యత్వం కలిగి ఉందన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, రక్తహీనత గల విద్యార్థులకు అనిమియా పరీక్షలు, అంగవైకల్యం గ లవారికి కృత్రిమ ఆయావయవాల పంపిణి, విద్యార్థులకు క్విజ్ పోటీలు, దేశభక్తి పోటీలు లాంటి సేవ కార్యక్రమాల ను తాము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వి.పి బృందగీతాల కన్వీనర్ యన్ సదశివ రెడ్డి, బివిపి జిల్లా కోఆర్డినేటర్ ప్రొ. గుర్రపు దామోదర్, వరంగల్ జిల్లా వడప్ప అధ్యక్షులు ఆడెపు శ్యామ్ న్యాయ నిర్నేతలుగా నితీష్ చంద్ర, డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, ఏ మోహన్ రావు లు వ్యవహరించారు.



# అంగన్వాడీకేంద్రాల పనితీరు మెరుగుపర్చాలి

**- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :**



జిల్లాలోని అంగన్వాడీకేంద్రాల పనితీరును మెరుగుపరిచి గర్భిణీలు, పిల్లల హాజరుశాతం పెరిగేందుకు, సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపుహాల్లో అంగన్వాడీకేంద్రాల నిర్వహణ, పనితీరుపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ అంగన్వాడీకేంద్రాల కార్యకలాపాల ప్రగతిని శాఖఅధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కొరకు పునాదిలోనే పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నందున వందశాతం ఫలితాలు ఉండాలన్నారు. హాజరుశాతం పెరగాలని, తగ్గకూడదన్నారు. తగ్గితే అందుకుగల కారణాలు విశ్లేషించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు సామ్, మామ్‌లను నమోదు చేసి ఆరోగ్యాలకు అనుగుణంగా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న కందిపప్పు, గ్రుడ్లు, బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. క్లస్టర్‌వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరు మెరుగుపరిచేందుకు అవగాహన పరచాలన్నారు. ఆర్.బి.ఎస్.కె. డాక్టర్ అశోక్, సి.డి.పి.ఓ.లు, సూపర్ వైసర్‌లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్**

**జనగామ టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :**

బాలికలు అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, జనగామ కోర్టులో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్‌పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్‌జడ్జ్ సి.విక్రమ్ జనగామలోని గాయత్రి జూనియర్ కాలేజీలో బాలికలకు ఫోక్సో, చైల్డ్ మ్యారేజెస్‌లపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. శనివారం ఇంటర్నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలియని వారైనా తెలిసినవారైనా మగవారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా మీ వెనకబడి ఫాలోఅవుతున్నా లేదా బ్యాడ్‌వర్డ్స్ మాట్లాడిన వెంటనే తల్లిదండ్రులకు గాని టీచర్లకు గాని తెలియజేయాలన్నారు. ఎవరైనా మీరు చెప్పిన మాటలు వినకపోతే పోలీసువారికి గాని లేదా భరోసా సెంటర్‌కి గాని లేదా జిల్లాన్యాయ సేవఅధికారి సంస్థకు గాని తెలియజేయాలన్నారు. పోక్సో చట్టం ప్రకారం ఎవరైనా బాలికలపై అఘాయుత్యం చేస్తే వారికి పది సంవత్సరములపైన శిక్షపడే అవకాశం ఉందన్నారు. బాలికలు ధైర్యంగా ఉండాలని, సమస్య వచ్చినప్పుడు ఎదుర్కొనే సామర్థ్యం ఉండాలన్నారు. మీ ఫ్రెండ్స్‌కైనా చెప్పండి ఒంటరిగా మీకు మీరే బాధ పడుతూ ఉండకండి అని తెలియజేశారు. అనంతరం బాల్యవివాహాల గురించి మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు వివాహము చేసుకున్నట్లయితే ఆ వివాహం చెల్లదని, చేసుకున్నవారికి శిక్ష తప్పదన్నారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ బి సుధ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థకార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ తోపాటు గాయత్రీ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

